జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 144 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, గురువారం - 06 - సెప్టెంబర్ - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

వాడి వేడిగా అధ్యక్ష అభ్యర్థుల తొలి డిబేట్..

నువ్వానేనా అన్నట్టుగా ట్రంప్, కమల పరస్పర విమర్శలు

ట్రంప్ ఎదురుదాడి చేసినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా దీటుగా బదులిచ్చిన కమలా

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మధ్య తొలిసారి హోరాహోరి చర్చ జరిగింది.

స్పష్టంగా చెబుతున్నా నేను జో బైడెన్ కాదు, అలాగే కచ్చితంగా డొనాల్డ్ ట్రంప్ కాదు.

ట్రంప్, హ్యారిస్ కరచాలనంతో చర్చ ప్రారంభమైంది.

అమెరికా అధ్యక్ష ఎన్నికలపై డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మధ్య తొలిసారి హోరాహోరి చర్చ జరిగింది. పెన్సిల్వేనియాలోని నేషనల్ కాన్‌స్టిట్యూషన్ సెంటర్ వేదికగా ఈ తొలి డిబేట్ వాడీ వేడిగా కొనసాగింది. ఇరువురు అధ్యక్ష అభ్యర్థులు పరస్పర విమర్శలతో చర్చను రక్తికట్టించారు. ఈ క్రమంలో డెమొక్రాటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హ్యారిస్ తనపై పోటీ చేస్తున్న రిపబ్లికన్ ప్రత్యర్థి మిగతా..2లో

కథువా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని డిఫెన్స్ పబ్లిక్స్

జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఈనెల 18 నుంచి మూడు దశల్లో ఎన్నికలు జరుపుతున్న నేపథ్యం

ఉదంపూర్: జమ్మూకశ్మీర్‌లోని కథువాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో

నీరవ్ మోదీకి చెందిన రూ.29.75 కోట్ల ఆస్తి జప్తు

రూ.29.75 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసింది.

పీఎన్‌కీ రూ.6,498 కోట్ల మేరకు నష్టం జరిగింది.

రూ.6,486 కోట్ల మేరకు పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం

వరి రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తాం..

- ఈనెల 17వ తేదీలోగా నష్టపరిహారం అందిస్తాం..
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం...
- వరదల నష్టాన్ని బుధవారం హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే
- మీ కష్టాలను కళ్లారా చూశానని,వరదల కారణంగా నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం
- వరి పంట నష్టపోయిన రైతాంగానికి 2019కి ముందు తాము హెక్టారుకు 16 వేల రూపాయలు పరిహారం

విజయవాడ వరదలలో నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో వరదల నష్టాన్ని బుధవారం హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే ద్వారా ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి డిగ్రీ కాలేజీ ఆడిటోరియం లో కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరద పరిస్థితిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. అనంతరం బాధితుల కష్టాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వరదల కారణంగా జరిగిన ప్రతీ నష్టాన్ని పార దర్శకతతో,జవాబు దారీతనంతో లెక్కిస్తామన్నారు. మిగతా..2లో

వరద నష్టంపై కేంద్ర బృందానికి వివరించిన సీఎస్

ప్రభావిత ప్రాంతాల్లో సంభవించిన వరద నష్టంపై కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా

భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్‌ల సమస్యను సీఎస్ ప్రస్తావించారు.

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, మిగతా..2లో

"ఏపీలో మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తాం.

మద్యం పాలసీ తీసుకొచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని

ఆరు రాష్ట్రాల మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నాం.

వైసీపీ నేతలు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని మండిపడ్డారు.

అక్టోబర్-1నుంచి కొత్త విధానాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సొంత ఆదాయం పెంచుకునేలా మద్యం పాలసీ తీసుకొచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా..2లో

రెడ్‌బుక్ మీకే సొంతం అనుకోవద్దు..

- తప్పుడు సంప్రదాయం రాబోయే రోజుల్లో సునామీలా వస్తుందని,
- మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదని, ఇవన్నీ తాత్కాలికమే,
- చంద్రబాబు సీఎం కాగానే ఈ బోట్లతో విజయోత్సవ ర్యాలీలు చేపట్టారని పేర్కొన్నారు.

అధికార పార్టీ నాయకులకు వైఎస్ జగన్ హెచ్చరిక

అమరావతి : ఏపీలో టీడీపీ నాయకులు అమలు చేస్తున్న రెడ్ బుక్ మీకే సొంతమని అనుకోవద్దని వైసీపీ అధినేత,

ఏపీలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దు

డీజీపీ ద్వారకా తిరుమలరావు బుధవారం ఉత్వర్వులు జారీ

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్సైజ్ పాలసీపై నూతన విధానం

ప్రస్తుతం ఎక్సైజ్ శాఖలో 30 శాతం సిబ్బంది ఉండగా,

దాదాపు 4,000 మంది సిబ్బందిని సెబ్‌కు కెటాయించారు.

ఆ 11సీట్లు కూడా ఎందుకు ఇచ్చామని ప్రజలు బాధపడుతున్నారు..

- జగన్‌కు ప్రతి విషయంలో అసత్యాలు చెప్పడం అలవాటుగా మారిందని
- జగన్ ఒక అబద్ధాన్ని పట్టుకుని ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.
- జనం కష్టాల్లో ఉంటే జైలుకు వెళ్లి క్రిమినల్‌ను పరామర్శించే జగన్‌కు మమ్మల్ని ప్రశ్నించే హక్కులేదు.

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరు చూసి ప్రజలు బాధపడుతున్నారని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ 11సీట్లు కూడా ఎందుకు ఇచ్చామా అని ప్రజలు బాధపడే పరిస్థితిని ఆయన కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కు ప్రతి విషయంలో అసత్యాలు చెప్పడం అలవాటుగా మారిందని మండిపడ్డారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలతో ప్రజలు అల్లాడుతుంటే కష్టపడి పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, సీఎం చంద్రబాబుపై ఆయన అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆయన తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అసత్యాలతో జీవిస్తున్నారని ప్రతిరోజూ నిరూపించుకుంటూనే ఉన్నారని విమర్శించారు. మిగతా..2లో

వియత్నాంలో యాగి తుపాను బీభత్సం.. 141 మంది మృతి!

కొండచరియలు విరిగిపడటం, వరదల కారణంగా భారీ ప్రాణనష్టం

141 మంది మృతి, మరో 59 మంది గల్లంతు

నేషనల్ సెంటర్ ఫర్ హైడ్రో మెటియరోలాజికల్ ఫోర్‌కాస్టింగ్ అంచనా వేసింది.

తెలంగాణ కేబినెట్ విస్తరణకు వేళాయే?

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి దాదాపు 10 నెలలు పూర్తి కావస్తోంది. ఇప్పటి వరకు సంపూర్ణంగా కేబినెట్ విస్తరణ జరగలేదు. ముహూర్తం ఖరారైందని విశ్వసనీయంగా తెలిసింది. సీఎం రేవంత్ బుధవారం ఢిల్లీకి వెళ్తున్నారు. హస్తినలో కాంగ్రెస్ హైకమాండ్‌తో మంత్రివర్గ విస్తరణపై రేవంత్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. దీంతో పెద్దల చూపు ఎవరిపై ఉంటుందోనని కాంగ్రెస్ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. రేపు సాయంత్రం కాంగ్రెస్ హైకమాండ్‌తో రేవంత్ రెడ్డి చర్చలు జరుపుతారని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. నామినేటెడ్, ఎమ్మెల్సీ స్థానాల భర్తీ, పీసీసీ చీఫ్ నియామకం పూర్తవ్వడంతో ప్రస్తుతం అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే పడింది. డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో 6 కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు మిగతా..2లో

కేబినెట్ విస్తరణ జరగలేదు. ముహూర్తం ఖరారైందని విశ్వసనీయంగా తెలిసింది.

డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం

దీంతో 6 కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి.

అనూహ్యంగా ఇంకెవరైనా రేసులోకి వచ్చి పదవులు దక్కించుకుంటారా?

ఆ 11సీట్లు కూడా ఎందుకు ఇచ్చామని ప్రజలు బాధపడుతున్నారు..

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. "భారతదేశంలో సీఎంగా పని చేసిన వ్యక్తి ఎవ్వరూ ఇప్పటివరకూ ఇంత నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పలేదు. బురద రాజకీయాలు చేయలేదు. బుడమేరు ఎక్కడ ఉంది.. డైవర్షన్ కెనాల్, రెగ్యులేటర్ ఎక్కడ ఉన్నాయి.. గండ్లు ఎప్పుడు, ఎక్కడ పడ్డాయి, కృష్ణానదీ ప్రవాహాలు ఎలా వచ్చాయనే అంశాలపై కనీస అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారు. మొన్నంటే తెలియక ఏదోదే అన్నారనుకుంటే.. ఇప్పుడు మళ్లీ అదే రాగం తీస్తున్నారు. జగన్ ఒక అబద్ధాన్ని పట్టుకుని ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. వరదల అంశాన్ని మళ్లించేందుకే వైసీపీ నేతలను అరెస్టు చేస్తున్నారని జగన్ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నా. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడిని సమర్థించుకున్న నీచమైన వ్యక్తి ఒక మాజీ సీఎం అని చెప్పడానికి బాధేస్తోంది. జనం కష్టాల్లో ఉంటే జైలుకు వెళ్లి క్రిమినల్‌ను పరామర్శించే జగన్‌కు మమ్మల్ని ప్రశ్నించే హక్కులేదు. పంటలు మునిగి ప్రజలు కష్టాల్లో ఉంటే పంటలు దగ్ధం చేసిన చరిత్ర కలిగిన వ్యక్తి వద్దకు వెళ్లి పరామర్శించడం జగన్‌కు మాత్రమే చెల్లింది. 6లక్షల మంది వరదల్లో చిక్కుకోవడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన పాపాలే కారణం. ఇలాంటి దారుణ పరిస్థితులు కల్పించిన జగన్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని అన్నారు.

తెలంగాణ కేబినెట్ విస్తరణకు వేళాయే?

మొదటి పేజి తరువాయి

సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్లు ప్రయత్నాలు చేస్తున్నారు.

రేసులో ఉన్నది ఎవరు?

కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే ఆదిలాబాద్ నుంచి గడ్డం వివేక్, వినేద్ ఉన్నారు. మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ మంత్రి పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయి?, అనూహ్యంగా ఇంకెవరైనా రేసులోకి వచ్చి పదవులు దక్కించుకుంటారా? అనేది చూడాల్సి ఉంది.

"ఏపీలో మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తాం.

మొదటి పేజి తరువాయి

నాసిరకం మద్యం తెచ్చిన వైసీపీ నేతలు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారని మండిపడ్డారు. నూతన మద్యం పాలసీ రూపకల్పనపై క్యాబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ పాల్గొన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు పర్యటించి ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం విధానాలపై అధికారులు ఇచ్చిన నివేదికపై మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.."ఏపీలో మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తాం. అక్టోబర్-1నుంచి కొత్త విధానాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆరు రాష్ట్రాల మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నాం. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించేలా పాలసీ రూపొందిస్తాం. గత వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఏపీలో గంజాయి వినియోగం బాగా పెరిగింది. జగన్ చేసిన తప్పులపై ప్రజలే మాకు రెడ్ బుక్ ఇచ్చారు. సామాన్యుల నుంచి మొదలుకుని.. చంద్రబాబు వరకూ అందర్నీ జైల్లో పెట్టించి జగన్ వేధించారు. చేసిన తప్పుల నుంచి ఆయన తప్పించుకోలేరు. కచ్చితంగా శిక్ష పడుతుంది.

కథువా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

మొదటి పేజి తరువాయి

ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదుల ఆపరేషన్ కొనసాగుతున్నట్టు 'రైజింగ్ స్టార్ కార్ప్స్' సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది.

రాహుల్ గాంధీ ఇంటి వద్ద ఉద్రిక్తత.. క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్

నిర్దిష్టమైన సమాచారం మేరకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయని, కథువా-బసంత్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుందని డిఫెన్స్ పబ్లిక్స్ రిలేషన్స్ అధికారి ఒకరు తెలిపారు. భద్రతా బలగాల కాల్పుల్లో హతులైన ఇద్దరు ఉగ్రవాదులను పాక్ పౌరులుగా గుర్తించామని, వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి, తినుబండారాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వీటిలో మోడ్రన్ రైఫిల్స్, గ్రనేడ్లు, ఇతర మారణాయుధాలు ఉన్నట్టు అధికారులు చెప్పారు. పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నట్టు తెలిపారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఈనెల 18 నుంచి మూడు దశల్లో ఎన్నికలు జరుపుతున్న నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ భద్రతా బలగాలు అప్రమత్తమవుతూ ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి.

నీరవ్ మోదీకి చెందిన రూ.29.75 కోట్ల ఆస్తి జప్తు

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ: పంజాబ్ నేషన్ బ్యాంక్ కుంభకోణం కేసు లో చిక్కుకుని దేశం విడిచి పారిపోయిన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ కి చెందిన రూ.29.75 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసింది. రూ.6,486 కోట్ల మేరకు పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేసిన కేసు విచారణలో భాగంగానే ఈ చర్య తీసుకున్నట్టు ఈడీ అధికారులు బుధవారంనాడు తెలిపారు. ఈడీ జప్తు చేసిన వాటిల్లో స్థిరాస్తులు, ఇండియాలో బ్యాంకు బ్యాలెన్స్‌లు ఉన్నట్టు చెప్పారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ)-2002 కింద ముంబై జోనల్ కార్యాలయం ఈ జప్తులు చేపట్టింది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో అవకతవకలకు పాల్పడిన కేసులో నీరవ్ మోదీ, ఆయన అంకుల్ మెహుల్ చోక్సీ నిందితులుగా ఉన్నారు. 2018లో ఈ కేసు వెలుగుచూసింది. ముంబైలోని పీఎన్‌బీ బ్రాడీ హౌస్ బ్రాంచ్ నీరవ్ మోదికి అనైథరైజ్డ్ ఎల్ఓయూలు జారీ చేసింది. విదేశీ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునేందుకు అనుమతిస్తూ ఈ ఎల్ఓయూలు జారీ అయ్యారు. తద్వారా పీఎన్‌కీ రూ.6,498 కోట్ల మేరకు నష్టం జరిగింది. కొందరు బ్యాంకు అధికారులు కుమ్మక్కు కావడం వల్లే ఈ తప్పుడు లావాదేవీల వ్యవహారం చాలా ఏళ్ల వరకూ వెలుగుచూడలేదు.

కేజ్రీవాల్‌కు మళ్లీ నిరాశ.. జ్యుడీషియల్ కస్టడీని పొడిగించిన కోర్టు

ఇంతవరకూ ఎంత జప్తు చేశారంటే...

కాగా, నీరవ్ మోదీ, ఆయన అసోసియేట్లకు చెందిన దేశ, విదేశాల్లోని రూ.2,596 కోట్ల స్థిరచరాస్తులను ఈడీ ఇంతవరకూ జప్తు చేసింది. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్ల చట్టం (ఎఫ్ఈఓఏ)-2018 కింద ముంబైలోని ప్రత్యేక కోర్టు ఆదేశాల మేరకు మరో రూ.692.90 కోట్ల ఆస్తులను కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. పీఎన్‌బీ స్కామ్ మాస్టర్ మైండ్ నీరవ్ మోదీని లండన్ నుంచి రప్పించే ప్రయత్నాలు భారత్ చేస్తోంది. అయితే 2019లో లండన్‌లో అరెస్టయిన నీరవ్ పలు లీగల్ సవాళ్ల కారణంగా అక్కడ కస్టడీలో ఉన్నారు.

ఏపీలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దు

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఏపీలో ఎక్సైజ్ నేరాలను అరికట్టేందుకు ఏర్పాటుచేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు డీజీపీ ద్వారకా తిరుమలరావు బుధవారం ఉత్వర్వులు జారీ చేశారు. సెబ్ సిబ్బంది ఎక్సైజ్ శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గత వైసీపీ హయాంలో ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో వ్యవస్థను తీసుకువచ్చారు. ఎక్సైజ్ శాఖ ప్రధానంగా ఆదాయం వైపు, సెబ్ నేరాల వైపు దృష్టిని సారించి కార్యకలాపాలను పర్యవేక్షించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్సైజ్ పాలసీపై నూతన విధానం తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుంది. త్వరలో ఖరారు కానున్న ఈ నూతన విధానంలో భాగంగా ముందుగా సెబ్‌ను ఎత్తివేసి ఎక్సైజ్‌లో విలీనం చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖలో 30 శాతం సిబ్బంది ఉండగా, ఎస్ఈబీలో 70 శాతం మంది సిబ్బంది ఉన్నారు. మొత్తం 6వేల మంది సిబ్బందిలో, దాదాపు 4,000 మంది సిబ్బందిని సెబ్‌కు కెటాయించారు. దీనికి 18 మంది ఐపీఎస్ అధికారులు, ఇద్దరు డీఎస్పీలు, పదుల సంఖ్యలో ఇన్‌స్పెక్టర్లు పనిచేస్తున్నారు. సెబ్‌లో పనిచేస్తున్న వారంతా ఎక్సైజ్‌లో రిపోర్టు చేయాలని ఉత్తర్వులో డీజీపీ పేర్కొన్నారు.

వియత్నాంలో యాగి తుపాను బీభత్సం.. 141 మంది మృతి!

మొదటి పేజి తరువాయి

వియత్నాంలో యాగి తుపాను బీభత్సం సృష్టిస్తోంది. కొండచరియలు విరిగిపడటం, భారీ వరదల కారణంగా ఏకంగా 141 మంది మృతిచెందారు. మరో 59 మంది గల్లంతయ్యారని వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ఇక మృతుల్లో 29 మంది కావో బ్యాంగ్ ప్రావిన్స్‌కు చెందినవారు, 45 మంది లావో కై ప్రావిన్స్‌కు చెందినవారు, 37 మంది యెన్ బాయి ప్రావిన్స్‌కు చెందినవారు ఉన్నట్లు తెలిపింది. క్యూయెట్ థాంగ్ కమ్యూన్ గుండా ప్రవహించే డైక్ నదికి పోటెత్తిన భారీ వరద నీటి కారణంగా పొంగిపొర్లిందని తుయెన్ క్వాంగ్ ప్రావిన్స్ స్థానిక అధికారులు మంగళవారం ధ్రువీకరించినట్లు వియత్నాం న్యూస్ ఏజెన్సీని ఉటంకిస్తూ జిన్హువా పేర్కొంది. రాజధాని హనోయిలోని రెడ్ రివర్‌పై వరద స్థాయులు మూడో స్థాయి హెచ్చరికలను దాటాయి. బుధవారం మధ్యాహ్నానికి అత్యధిక స్థాయికి చేరుకుంటాయని నేషనల్ సెంటర్ ఫర్ హైడ్రో మెటియరోలాజికల్ ఫోర్‌కాస్టింగ్ అంచనా వేసింది.బుధవారం ఉదయం థావో నది నీటి మట్టం పెరిగి, దాని సమీప ప్రాంతాలలో వరదలు పోటెత్తుతాయని నేషనల్ సెంటర్ ఫర్ హైడ్రో మెటియోరోలాజికల్ ఫోర్‌కాస్టింగ్ హెచ్చరిక జారీ చేసింది. ఉత్తరాదిలోని నదులపై వరద నీటి ప్రభావం ఎక్కువగా ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర ప్రాంతాలలో లోతట్టు, నదీతీర ప్రాంతాల్లో వరదలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. పర్వత ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని హెచ్చరించింది.

వాడి వేడిగా అధ్యక్ష అభ్యర్థుల తొలి డిబేట్.

మొదటి పేజి తరువాయి

డొనాల్డ్ ట్రంప్‌కు ప్రస్తుతం పోటీలో వున్నది అధ్యక్షుడు జో బైడెన్ కాదని గుర్తు చేయడం హైలైట్‌గా నిలిచింది. మీరు జో బైడెన్‌పై పోటీ చేయడం లేదు. నాపై పోటీ చేస్తున్నారు. ఈమేరకు మాజీ అధ్యక్షుడికి గుర్తు చేయడం చాలా ముఖ్యం అని ఏబీసీ చర్చలో కమల అన్నారు. జులైలో జరిగిన చర్చలో ట్రంప్ ముందు బైడెన్ తేలిపోయిన విషయం తెలిసిందే. కానీ కమలా మాత్రం ఆయనకు దీటుగా బదులిచ్చారు. ఇక తొలి డిబేట్‌లో అంతగా ప్రభావం చూపని అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్ష రేసు నుంచి మధ్యలోనే తప్పుకున్నారు. ఆ రోజు బైడెన్‌పై ట్రంప్ పైచేయి సాధించారు. అదే స్ట్రాటజీతో ఇవాళ్టి చర్చలోనూ హ్యారిస్‌పై ట్రంప్ ఎదురుదాడి చేసినప్పటికీ, ఆమె ఏమాత్రం తగ్గలేదు. ట్రంప్, హ్యారిస్ కరచాలనంతో చర్చ ప్రారంభమైంది. ఆ వెంటనే వారిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలతో విరుచుకుపడ్డారు. అమెరికా చరిత్రలో బైడెన్‌ను అత్యంత చెత్త అధ్యక్షుడిగా, కమలాను అత్యంత చెత్త ఉపాధ్యక్షురాలిగా ట్రంప్ అభివర్ణించారు. దాంతో ట్రంప్‌పై కమలా హ్యారిస్ ఎదురుదాడికి దిగారు. స్పష్టంగా చెబుతున్నా నేను జో బైడెన్ కాదు, అలాగే కచ్చితంగా డొనాల్డ్ ట్రంప్ కాదు. నేను మన దేశానికి అందించేది కొత్త తరం నాయకత్వాన్ని. సాధ్యమయ్యే వాటిని విశ్వసించే వ్యక్తిని. మనం ప్రజలకు ఏమి చేయగలం అనే దానిపై ఆశావాద భావాన్ని కలిగించే వ్యక్తి ఎప్పుడూ అమెరికన్ ప్రజలను కించపరచడం జరగదు అని ఆమె అన్నారు. అనంతరం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో జో బైడెన్ అనుసరించిన విధానాన్ని మాజీ అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. తాను ఈ ఎన్నికల్లో గెలిస్తే ఆ యుద్ధం ముగుస్తుందని నొక్కి చెప్పారు. దీనిపై కమలా హ్యారిస్ స్పందిస్తూ, ట్రంప్ ఉక్రెయిన్‌ను రష్యాకు వదిలేస్తారు. వ్లాదిమిర్ పుతిన్ లంచ్‌లో ట్రంప్‌ను మింగేస్తారుc అని చెప్పారు. అటు మిడిల్ ఈస్ట్ సంక్షోభంపై, ఇజ్రాయెల్-పాలస్తీనా సమస్య పరిష్కారానికి హ్యారిస్ మద్దతు పలికారు. అదే సమయంలో ట్రంప్ మాట్లాడుతూ డెమొక్రాట్‌లు ఇజ్రాయెల్‌ను ద్వేషిస్తున్నారని అన్నారు. అయితే తాను ఎన్నికైతే యుద్ధాన్ని ముగించేందుకు ఏం చేస్తానో మీరే చూస్తారంటూ దాటవేసే సమాధానం చెప్పారు. ఇలా అమెరికా ఆర్థిక వ్యవస్థ, వలసవాదులు, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ పోరాటంపై ఇరువురి మధ్య గట్టి చర్చ జరిగింది. అలాగే కమలా హ్యారిస్‌ను ట్రంప్ మార్క్సిస్ట్ గా పేర్కొనగా, ఆమె చిరునవ్వుతో సరిపెట్టారు. ఇదిలాఉంటే.. 2024 ఎన్నికలు కూడా 2020 మాదిరిగానే ట్రంప్, బైడెన్ మధ్య రీమ్యాచ్ అని అనుకున్నారు. కానీ అధ్యక్షుడు జో బైడెన్ చివరి నిమిషంలో ఎన్నిక బిడ్ నుంచి వైదొలిగారు. దాంతో అనూహ్యంగా అధ్యక్ష అభ్యర్థిగా కమల ఖరారు అయ్యారు. ఇక కమల అభ్యర్థిత్వం ఖరారు అయిన తర్వాత ట్రంప్ గ్రాఫ్ పడిపోవడం గమనార్హం. ట్రంప్ మొదట్లో ముందంజలో ఉన్నారు, కానీ హ్యారిస్ ఎంట్రీ గేమ్‌ను మార్చేసిందని సర్వేలు చెబుతున్నాయి. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో ఒకవేళ కమలా హ్యారిస్ గెలిస్తే అమెరికా తొలి మహిళా అధ్యక్షురాలిగా ఆమె చరిత్రకెక్కుతారు.

వరద నష్టంపై కేంద్ర బృందానికి వివరించిన సీఎస్

మొదటి పేజి తరువాయి

వరదల కారణంగా సంభవించిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం బుధవారం రాష్ట్రానికి చేరుకుంది. ప్రభావిత ప్రాంతాల్లో సంభవించిన వరద నష్టంపై కేంద్ర బృందానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నివేదించారు. కర్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం సీఎస్, ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడంతో ప్రాణనష్టం తగ్గించగలిగామని సీఎస్ చెప్పారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సీఎస్ చెప్పారు. సహాయక చర్యలు చేపట్టేందుకు డిప్యూటీ సీఎంతో పాటు మరో ఇద్దరు రాష్ట్రమంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సీఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను రూపొందించాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డీఆర్ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఎన్‌డీఎంఏ మద్దతు కావాలని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్‌ల సమస్యను సీఎస్ ప్రస్తావించారు. సవాళ్లు ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటనలను, పర్యావరణ విపత్తు సమస్యను ప్రస్తావించారు. విపత్తుకు మూల కారణాలు తెలుసుకునేందుకు సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర బృందం సీఎస్‌కు సూచించింది. విపత్తు నిర్వహణశాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వరదల కారణంగా సంభవించిన నష్టాలను, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి వివరించారు. వరద నష్టం ప్రాథమిక అంచనాలు రూ.5,438 కోట్లుగా ఉన్నాయని, పూర్తిస్థాయి అంచనా ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. వ్యవసాయం, రోడ్లు, భవనాలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, ఇంధనం, పశుసంవర్ధక, అటవీ శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందాలకు జరిగిన నష్టాన్ని వివరించారు.

వరి రైతులకు ఎకరాకు రూ.10 వేలు ఇస్తాం..

మొదటి పేజి తరువాయి

మీ కష్టాలను కళ్లారా చూశానని,వరదల కారణంగా నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు.వరిపంట వేసిన రైతులు 70 రోజులు తర్వాత చేతికి పంట వచ్చే సమయంలో కోల్పోతే ఆరైతు భాద వర్ణనాతీతమన్నారు.వరి పంట నష్టపోయిన రైతాంగానికి 2019కి ముందు తాము హెక్టారుకు 16 వేల రూపాయలు పరిహారం అందించామని,గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచిందన్నారు.అయితే తాము ఈసారి హెక్టారుకి పంటనష్టం రూ. 17 వేలు నుంచి రూ. 25 పెంచి అందిస్తామని రైతులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.వరికి ఎకరాకు రూ. 10 వేలు పంటనష్ట పరిహారం ఇస్తామన్నారు.పంట సాగుచేసే వారిలో 70 శాతానికి పైగా కౌలు రైతులే ఉన్నారని,వారికి అండగా ఉండేలా ఇన్ పుట్ సబ్సిడీని నేరుగా కౌలు రైతుల అక్కౌంట్ లోకి జమచేస్తామన్నారు.వ్యవసాయరంగం,ఉద్యానరంగంలో వరదల కారణంగా నష్టపోయిన రైతులకు,పశువులు చనిపోయి,ఇళ్లుకూలి నష్టపోయిన ప్రతిఒక్కరికి ఈనెల 17వ తేదీలోపు నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటామన్నారు.భవిష్యత్తులో వరదలు,తూఫానులు వంటి వైపరీత్యాలను మరింత సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు.వరదలు మాపింగ్ చేస్తామన్నారు.పై ప్రాంతాలలో వరదలు దిగువ ప్రాంతాలలోకి వచ్చేలోగా ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే దిశగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని నష్టాలను నివారిస్తామన్నారు. కృష్ణానదిలో ఊహించని వరదవచ్చి నిన్నటికి 10 రోజులు అయిందని,గత ప్రభుత్వం తప్పిదాల వల్ల బుడమేరు ఇంతలా ఉప్పొంగి ప్రజలు కష్టాలపాలు అయ్యారన్నారు. ఎక్కడచూసినా బుడమేరు ఆక్రమణలు,మరోవైపు గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో డ్రైన్ల మరమ్మత్తులు చేపట్టకుండా,కాల్వలు త్రవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు.బుడమేరు ఆధునీకరణకు గతంలో తాము అనుమతులు ఇస్తే రాజకీయ కారణాలతో వాటిని క్యాన్సిల్ చేసి బుడమేరు మొత్తం ఆక్రమణకు గురిచేసారన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయన్నారు.మరోవైపు 11 లక్షల 90 వేల క్యూసెక్కుల నీరు డిశ్చార్జి కేపాసిటీ ఉండేలా ప్రకాశం బ్యారేజిని 70 ఏళ్ల క్రితం నిర్మించ బడిందన్నారు. ఆతర్వాత కాలంలో బ్యారేజీ ఎగువన ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయని అయినా ఇంత భారీ స్థాయిలో వరద వచ్చిందంటే అది వాతావరణంలో వస్తున్న పెనుమార్పులకు కారణమన్నారు. బడుమేరులో 5 రోజులు ఇరిగేషన్ మంత్రి నిమ్మలరామానాయుడు అక్కడే వుండి గండ్లుపూడ్చే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారన్నారు.కాబట్టే వరదను కంట్రోల్ చేయగలి గామన్నారు.అలాగే రాత్రంబవళ్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎంతో కష్టపడ్డారన్నారు. వరద సహాయ చర్యల్లో కష్టపడిన ప్రతిఒక్కరికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.11 లక్షల 40 వేల క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజికి వస్తుంటే 5 టన్నుల బరువుఉండే మూడు బోటులను ఒకదానికొకటి తాడు కట్టి వదిలారని దీనితో బ్యారేజి దెబ్బతినివుంటే లంక గ్రామ ప్రజల పరిస్థితి ఏమయ్యేదని అన్నారు. తమ హయాంలో రౌడీలు లేకుండా చేశామని రాయలసీమలో ముఠానాయకులు లేకుండా ఛేశామని అదే విధంగా మత విద్వేషాలు లేకుండా మెరుగైన పాలన అందించామన్నారు.

వేరేదేశం వెళ్లరాదని ఆంక్షలు విధించింది.

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్.. షెడ్యూల్ ప్రకారం గురువారం లండన్‌కు వెళ్లాల్సి ఉంది. ఆయన ఇద్దరు కుమార్తెలు.. బ్రిటన్‌లో చదువుతున్న విషయం తెలిసిందే. వీరిలోపెద్ద కుమార్తె పుట్టిన రోజు ఈ నెలలోనే ఉంది. దీంతో ఆయన కుమార్తెలను చూసేందుకు బ్రిటన్‌కు వెళ్లాల్సి ఉందని.. నెల రోజుల కిందటే హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు నుంచి అనుమతి తెచ్చుకున్నారు. మొదట అనుమతి ఇవ్వడ్డాని సీబీఐ తరఫున న్యాయ వాదులు కోర్టును కోరినా.. గతంలో బెయిల్ నిబంధనలు ఉన్నా.. ఆయన బ్రిటన్ సహా స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లి వచ్చారని పేర్కొన్న కోర్టు.. విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చింది. దీంతో తాజా పర్యటనకు 20 రోజుల కిందటే కోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అయితే.. అక్రమాస్తుల కేసులో సాక్షులను ప్రభావితం చేయరాదని, ఒక దేశానికి అని చెప్పి.. వేరేదేశం వెళ్లరాదని ఆంక్షలు విధించింది. ఇదేసమయంలో ఫోన్ నెంబర్లు, పాస్ పోర్టు వివరాలను కూడా పోలీసులకు చెప్పాలని.. బ్రిటన్‌లో ఎక్కడ ఉంటున్నదీ ఎక్కడెక్కడ పర్యటించేది కూడా వెల్లడించాలని పేర్కొంది. మొత్తానికి జగన్‌కు, ఆయన సతీమణికి కూడా విదేశాలకు వెళ్లేందుకు లైన్ క్లియర్ అయింది. ఈ మేరకు వారు ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం.. ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి బ్రిటన్‌కు వెళ్లాలి. అయితే.. ఇంతలోనే ఏపీలో పరిస్థితి మారిపోయిం ది. కృష్ణానదికి పోటెత్తిన వరదలు, బుడమేరు పొంగడంతో పలు జిల్లాలు నీటి లో చిక్కుకున్నాయి. దీంతో లక్షలాదిమంది ప్రజలు వరద నీటిలో జలదిగ్బంధమయ్యారు. గత నాలుగు రోజులుగా వారికి ఆహారం కూడా లేదు. మరి ఇలాంటి పరిస్థితిలో వారిని వదిలేసి.. జగన్ బాధ్యత లేకుండా విదేశాలకు వెళ్లిపోతారా? అనేది ఆసక్తిగా మారింది. ఇదిలావుంటే.. మరోవైపు గోదావరికి కూడా.. ఎగువన కురుస్తున్న వర్షాలతో వరద పెరిగింది. ధవళేశ్వరం వద్ద ప్రమాదకర రీతిలో గోదావరి ప్రవహిస్తోంది. దీంతో ఏ క్షణమైనా తూర్పు గోదావరికి కూడా.. ప్రమాదం పొంచి ఉందనే చర్చ సాగుతోంది. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పుడు.. ప్రభుత్వ పక్షాలకు దీటుగా ప్రతిపక్షంగా జగన్ కూడా స్పందించాల్సి ఉంది. కానీ, ఆయన పరిస్థితి చూస్తే.. గత నాలుగు రోజుల్లో కేవలం రెండు సార్లు మాత్రమే విజయవాడలో పర్యటించారు. ఒకసారి కృష్ణ లంక, రెండోసారి బుధవారం రాజరాజేశ్వరి పేటలో పర్యటించారు. ఇంతకు మించి ఎలాంటి సాయం చేయలేదు. కానీ, ప్రజలు మాత్రం ప్రతిపక్షం కూడా అండగా ఉండాలని కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో జగన్ విదేశాలకు వెళ్తే.. ఆయనకు మరింత బ్యాడ్‌నేమ్ వస్తుందని పార్టీ వర్గాలే చెబుతుండడం గమనార్హం. మరి ఏం చేస్తారో చేయాలి.

రెడ్‌బుక్ మీకే సొంతం అనుకోవద్దు..

మొదటి పేజి తరువాయి

ప్రజా ఆరోగ్యమే దెయంగా కాంగ్రెస్ పార్టీ

-ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం

-కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గతంలో ఎడతెరిపి లేని వర్షాలు కురవడం వలన వాతావరణం లో వచ్చినటువంటి మార్పుల వలన అధిక ఉష్ణోగ్రతల కారణాల వలన ప్రతి ఒక్కరికి తీవ్రమైనటువంటి జ్వరాలు కాళ్ల నొప్పులు వాపులు రకరకాల అయినటువంటి వ్యాధులకు జనాలు గురవుతున్నారు ఈ విధంగా అనారోగ్య సమస్యలు రావడం వలన జనాలు ఆందోళనకు గురై ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించి వేళల్లో డబ్బులు ఖర్చు పెడుతున్నారు ఈ విధంగా ఖర్చు పెట్టడం వలన సామాన్యులకు అప్పుబారం పెరిగిపోయి నానా ఇబ్బందులకు గురవుతున్నారు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 18 గ్రామాల జనాలు ఎవరికి ఎలాంటి వ్యాధులు సంక్రమించిన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల చికెన్ గున్య మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి అప్పులు చేసుకోకుండా ప్రభుత్వ ఆస్పటల్ కి వెళ్లి నయం చేసుకోగలరని కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ అన్నారు ప్రభుత్వం ఈ విధమైనటువంటి సౌకర్యాలను కల్పించడం వల్ల ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది

అమరచింతకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయండి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** అమరచింత మునిసిపాలిటీ కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాఘవ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ అమరచింత మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షవతన మండల అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కె రాఘవ మండల కార్యదర్శి అవినాష్ మాట్లాడుతూ అమరచింతలో పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని మరొకసారి గుర్తు చేశారు. అమరచింతలో పాఠశాలలో స్థానిక సమస్యల పైన పోరాటం చేయాలని అన్నారు.

ఈ జెండాకు సంబంధించింది

అమరచింతల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని, వనపర్తి నుంచి అమరచింతకు బస్సులు నడపాలని ఈనెల 25 తేదీ చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమానికి సమీకరణకు భారీ ఎత్తున విద్యార్థులు తరలిరావాలని అన్ని పాఠశాలలో కళాశాలలో కమిటీలు వేయాలని ఆత్మకూరు టు మరికల్ కు బస్సులు పెంచాలని,అమరచింతలు మరికొన్ని స్థానిక సమస్యలపై పోరాటం చేస్తూ విద్యార్థులు ఒక సమస్యను పరిష్కారం కోసమే పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి, రాకేష్, చరణ్, నవీన్, శ్రీహరి 18 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి లో మెడికల్ టెస్ట్ ల పేరుతో మహిళా కాంట్రాక్టు కార్మికులను వేధింపులకు గురి చేయవద్దు.....

సింగరేణిలో నిర్బంధంగా కొనసాగిస్తున్న మెడికల్ టెస్టులను వెంటనే నిలిపివేయాలి.....

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న మహిళా కార్మికులను మెడికల్ టెస్టుల పేరుతో సింగరేణి యాజమాన్యం వేధింపులకు చేస్తున్నది. మహిళా కార్మికులు చెప్పుకోలేని విధంగా సింగరేణి హాస్పిటల్ లో సింగరేణి యాజమాన్యం నిర్బంధంగా మెడికల్ టెస్టను కొనసాగిస్తున్నది. మహిళా కార్మికులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా, వేధింపులకు గురి చేసే విధంగా అత్యంత పాశవికంగా గర్భకోశ వ్యాధులకు సంబంధించి సైతం టెస్టులు చేస్తూ, మహిళా కార్మికులను అవమానపరిచే విధంగా, భయభ్రాంతులకు గురి చేసే విధంగా టెస్టులను కొనసాగిస్తుంది. ఈ విధానాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. సింగల్ హ్యాండ్ సంస్థలో కొనసాగిస్తున్న ఈ నిర్బంధ టెస్టుల విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని చైర్మన్ బలరాం కి విజ్ఞప్తి చేస్తున్నాం. వేతనాల పెంచాలని అనేక సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాన్ని లెక్కచేయకుండా, వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం మెడికల్ టెస్ట్ లలో మాత్రం పోటీపడుతూ, కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నది. హౌస్ కీపింగ్ పని వాళ్లకు మెడికల్ టెస్టతో పనిలేదు. కేవలం అండర్ గ్రౌండ్ మైన్స్ లలో దిగేవారికి ఇలాంటి టెస్టుల అవసరం ఉంటుంది. కానీ చాలీచాలని జీతాలతో, ఎంతో అవస్థలకు ఓర్చుకొని తమ కుటుంబాలను నెట్టుకు వస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికులను ఈ విధంగా వింత వింత టెస్టులతో వారిని ఇబ్బంది పెడుతూ మానసిక వేదనకు గురిచేస్తుంది. వెంటనే ఇటువంటి టెస్టుల విధానాన్ని రద్దు చేయాలని ఆయా కాంట్రాక్టర్స్ పై, సూపర్ వైజర్ల పై చర్యలు తీసుకోవాలని ,చాతనైతే వేతనాలు పెంచే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గణేష్ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణంలో గణేష్ మండపాల వద్ద విశేషంగా పూజలు జరుగుతున్నాయి. బుధవారం పట్టణంలోని బీసీ కాలంలో గణేష్ వినాయక మండపం వద్ద భక్తులకు ప్రముఖ సినీ నిర్మాత జరీ చీరల వ్యాపారి మహంకాళి శ్రీనివాసులు అన్నదానం ఏర్పాటు చేశారు. కాలంలో వెలిసిన రెండు వినాయక మండపాల వద్ద ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి కాలంలోని భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గణేష్ నగర్ లో మహంకాళి శ్రీనివాసులు ప్రతి ఏడు విగ్రహాలను ఏర్పాటు చేస్తూ అన్నదాన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

రేపల్లె **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** పెనుమూడి పల్లెపాలెంలో ప్రజాసంఘాలు నిర్వహణలో అమ్ముకేర్ చారిటాబుల్ ట్రస్ట్ సహకారంతో దుప్పట్లో పంపిణీ చేయడం వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి సార్ సోదరుడు అనగాని. శివప్రసాద్ ,సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్,అమ్ము కేర్ ట్రస్ట్ సభ్యులు దుర్గారావు ముఖ్య అతిథులుగాలి పాల్గొని పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ కృష్ణానది తీరప్రాంతంలో వరదలు వల్ల ప్రజలు సర్వం కోల్పోవడంతో అనేకమంది స్పందిస్తూ సహాయం చేస్తున్నారు దానిలో భాగంగా అమ్ముకేర్ చారిటబుల్ ట్రస్ట్ వాళ్ళ దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. 150 మందికి దుప్పట్లో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలా నాయకులు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ,రేపల్లె ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్లు సిహెచ్. ఆదిలక్ష్మి,వెంకటలక్ష్మి,డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు కే.లక్ష్మణరావు, కే.గోపి,ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్.రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.ధర్మరాజు,అమ్ముకేర్ ట్రస్ట్ నుండి ఆర్.భార్గవి, సిహెచ్ మణికంఠ,స్థానిక ప్రజాప్రతినిధులు పంతానీ.మురళి, ఉప్పాల.శ్రీనివాసరావు,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు...

ఎస్సీ ఎస్టీల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలి

రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కి విరుద్ధంగా జిల్లా ప్రాతిపదికన వర్గీకరణ అమలు చేస్తామన్న ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాంలి

రేపల్లె **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రేపల్లె న్యాయవాదుల విభాగంలి 1932లో రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలి ద్వారా బ్రిటిష్‌లి వారిపై పోరాడి ఎస్సీ, ఎస్టీలిలకు రిజర్వన్లులి సాధించి పెట్టినటువంటి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌లి భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రలో భాగంగా 1950 నాటి ఉత్తర్వులలికు భిన్నంగా కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి పాలక పార్టీ దేశ సర్వోన్నత న్యాయస్థానం ద్వారా ఆగస్టు 1న ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను ఉప కులాల వారీగా వర్గీకరించుకోవచ్చనిఆ వర్గాలకు క్రిమిలేయర్ ను అమలు చేయాలని ఇచ్చిన తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సత్వరమే సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్ష చేయాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రేపల్లె విభాగం న్యాయవాదులుడిమాండ్ చేశారు. బుధవారంవర్గీకరణను వ్యతిరేకిస్తూ న్యాయవాదులు బాపట్ల జిల్లా రేపల్లె డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కులాలను విభజించి పాలించి వారి ఉనికికే ప్రమాద ఘడియలు తీసుకొస్తారని భావించినటువంటి అంబేద్కర్ ఈ దేశంలో విభిన్న సంస్కృతులు సాంప్రదాయ ఆచారాలు పాటిస్తున్నటువంటి కులాలుగా ఉన్నటువంటి వర్గాలను అస్పృశ్యత అంటరానితనంలి అనేటువంటి వివక్షలి ఆధారంగా ఒక ఘాటిన కట్టిపడవేసారని, వారుఆర్టికల్ 341 ప్రకారం భిన్నత్వంలో ఏకత్వంలి కలిగి ఉన్నారని అటువంటి వర్గాలను విభజించి పాలించాలని ప్రభుత్వాలు కుట్ర పన్నడం శోచనీయమన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ ఎస్సీ ఎస్టీ పార్లమెంటరీ ఫోరంలి అభిప్రాయాలకు తావీయకుండా దేశంలో ఉన్నటువంటి మెజార్టీ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాలు పార్లమెంటు మద్దతు రాష్ట్రపతి ఆమోదంలితో నిమిత్తం లేకుండా ఆర్టికల్ 341 కి సంబంధం లేని విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలను ఇవ్వటం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధ మన్నారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని హర్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలి లోని పాలక పార్టీ పెద్దలు జిల్లాల వారీగా వర్గీకరణ అమలు చేస్తామని నేతి బీర వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశానికి స్వాతంత్రం రాకమునుపే ఎస్సీ ఎస్టీ కులాలు బ్రిటిష్ ప్రభుత్వంచే గుర్తింపబడినవని, వాటి ఆధారంగానే రిజర్వేషన్లు అమలు చేయ బడ్డాయని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 16 లలోని సవరణ క్లాజులు ఎస్సీ ఎస్టీ వర్గాలకు వర్తించవని" పేర్కొన్నారు. అందుకే సుప్రీంకోర్టు తీర్పును దేశవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బహుజన రాజకీయ పార్టీల ప్రతినిధులులి తీవ్రంగా నిరసిస్తున్న విషయాన్ని రాజ్యాంగ వ్యతిరేక శక్తులులి గ్రహించాలన్నారు. ఎస్సీ ఎస్టీల వర్గీకరణకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున పోరాటం చేస్తున్నటువంటి బి ఎస్ పి ఆజాద్ సమాజ్ పార్టీ లోక్ జనశక్తి పార్టీ అధినేతలు బెహన్జి మాయావతి చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ చిరాగ్ పాశ్వాన్ ఇతర జాతీయ నాయకుల్లు చేస్తున్నటువంటి పోరాటానికి వర్గీకరణ ప్రతిఘటన సమితి రేపల్లె న్యాయవాదుల విభాగం పూర్తి మద్దతునిస్తుందన్నారువారి పోరాటానికి సంఘీభావంలి గానే ఈరోజు రేపల్లె లో న్యాయవాదులుగా నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. అనంతరం రేపల్లె ఆర్డిఓ కార్యాలయ అధికారులకు వర్గీకరణను వ్యతిరేకిస్తూ వినతి పత్రంలి అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు దోవా రమేష్ రాంజీ కర్రా ప్రతాప్ నాలాది పోతురాజు పెరికల జీవన్ కుమార్ గుమ్మడి కుమార్ బాబు కొనకాల ప్రసాద్ ఎడ్ల గోపి రాజు ఎం చిన్న నాంచారయ్య కర్రా బాబురావు తదితరులు పాల్గొన్నారు...

సభ్యత్వ తోనే బీజేపీ సత్తా చూపుతాం

ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం గల పార్టీగా బిజెపినిర్మలా దేవి

బిజెపి మహిళ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి అన్నారు. ఈరోజు జమ్మికుంట పట్టణంలో బీజేపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. పెద్ద ఎత్తున యువత ఈరోజు జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలాదేవి మాట్లాడుతూ దేశంలో ఉన్న అత్యధిక రాజకీయ పార్టీలు కొంత మంది వ్యక్తుల మీద ఆధారపడి ముందుకు వెళ్తాయని, కానీ బీజేపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని, ఇది ఒక వ్యక్తి మీద ఆధారపడి నడిచే పార్టీ కాదని, సమిష్టి నిర్ణయం ప్రకారం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత నమోదు చేసుకోవాలని సూచించారు. . కేంద్రంలోని బీజేపీ (నరేంద్ర మోడీ) ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం జరిగిందని తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా మోడీ పరిపాలన వున్నదని నిర్మలాదేవి కితాబిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని, వారు ఎన్నికల సమయంలో చెప్పిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అండగా బిజెపి పార్టి వున్నదని, తెలంగాణ ప్రజలు కూడా బిజెపి తెలంగాణలో అధికారం రావాలని కోరుకుంటున్నారని, దానికి నిదర్శనమే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు, సీట్లు అని అన్నారు. ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్నారని, వారు ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటారని నిర్మల దేవి భరోసా ఇచ్చారు. బీజేపీ కార్యకర్తలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం చేయాలని సూచించారు. తటస్థంగా ఉన్న వ్యక్తులను, ముఖ్యంగా యువతను, మహిళలను,రైతులను, కార్మికులను పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, కైలాస కోటి గణేష్, కొలకని రాజు, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, మోడెం రాజు, బల్సుకురి రాజేష్, గిరవేణి విజేందర్, గండికోట సమ్మయ్య, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, ఉడుగుల రవికుమార్, రెవెలి శీను, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, పొన్నగంటి రవికుమార్, మాదాడి సమ్మిరెడ్డి, మంతిని అశోక్ తాళ్లపల్లి తిరుపతి, గట్టు రాకేష్, పోలు వెంకటేష్, పోలు అన్నమయ్య, ఆకుల పోశయ్య, దార కృష్ణ చందా మహేందర్, కేశ స్వరూప, మైస భాగ్య, ఇజిగిరి రవీందర్, నెల్లి రాజు, రామస్వామి, మైస లక్ష్మి, కోడూరి శ్రీకాంత్, మేడిపల్లి మహేష్ మిల్ పూరి రాజు తదితరులు పాల్గొన్నారు

నర్వలో జోరుగా కొనసాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

నర్వ **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నర్వ మండలంలో జోరుగా కొన సాగుతుంది. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి బిజెపి పార్టీ బలోపేతానికై మండలంలో జోరుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం ఆయన మండలంలోని ఎల్లంపల్లి, పెద్ద కడుమూర్, బెక్కరపల్లి , కల్వల, కొత్తపల్లి, రాయికోడ్ గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలలో కొత్త సభ్యులను పార్టీలో చేర్చుకుంటూ పార్టీకి జీవం పోస్తున్నారు. మండలంలో బిజెపి పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం సహాయపడుతుందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసేందుకై సభ్యత్వాలు పెద్ద ఎత్తున చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ఆయన పర్యటిస్తూ పార్టీలోకి కొత్తవారిని ఆహ్వానిస్తున్నారు. ఎంపీ డీకే అరుణ ఆదేశాల మేరకు ఆయన పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టారు. గ్రామాలలో స్థానిక బిజెపి నాయకులను కార్యకర్తలను కలుపుకొని ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. అతి త్వరలో జరగబోయే ఎన్నికల్లో మండలంలో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు విజయ్ రామ్ ఆయా గ్రామాల బిజెపి గ్రామ మండల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తవ్వా జిష్ణు రెడ్డి మరియు చరిష్ రెడ్డి గారి సహకారంతో ఒంగోలు వికలాంగుల వసతి గృహంలో నిత్య అవసర వస్తువులు పంపిణీ

ఒంగోలు పొదిలి **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** ఒంగోలు సంతపేటలోని వికలాంగుల బాలుర వసతి గృహంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తవ్వా జిష్ణు రెడ్డి, చరీఫ్ రెడ్డి గారి సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు నిత్య వారికి అవసరమైన నిద్రించడానికి అవసరమైన చాపలు మరియు స్టీలు వాటర్ బాటిళ్లు ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు వస్తువులు ఇచ్చిన సందర్భంగా ఏ.డి. అర్చన గారు మాట్లాడుతూ హాస్టల్లో దివ్యాంగ విద్యార్థులను ఉద్దేశించి అవసర వస్తువులైన చాపలు వాటర్ బాటిళ్ళు అందజేయడం ఎంతో సంతోషకరమని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారు గతంలో ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చేసి ఉన్నారని ఇంకా ఎన్నో ఇటువంటి కార్యక్రమాలు దివ్యాంగులకు మరెన్నో చేయాలని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్ష ఫౌండేషన్ ఫౌండర్. బి . వి. నరసింహారావు, షేక్ .గౌసియా, రంగలక్ష్మి, ఆంజనేయులు, ఆమోదు లతో పాటు దివ్యాంగుల బాలుర వసతి గృహం సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ చెకప్పులా...!

-ముందుగా రెగ్యులరైజ్ చేయండి..!

-యజమాన్యానికి ఒకటవ కేటగిరి వేతనం ఇచ్చే దమ్ముందా...?

-సింగరేణి ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కడారి సునీల్ డిమాండ్...

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడద్దు అని, సింగరేణి యాజమాన్యం మెడికల్ చెకప్లను తీసుకొచ్చిందని తెలంగాణ సింగరేణి ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కడారి సునీల్ యాజమాన్య విధానాలను తీవ్రంగా ఖండించారు. ఒకపక్క రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్న ,ఒకటవ కేటగిరి వేతనం ఇవ్వాలని చెప్తున్నా, దాన్ని అమలు చేయని సింగరేణి యాజమాన్యం మెడికల్ చెకప్ లను ఎందుకు అమలు చేస్తున్నారని సింగరేణి యాజమాన్యాన్ని కడారి సునీల్ సూటిగా ప్రశ్నించారు. దుమ్ము, ధూళి చెత్తాచెదారం ప్రతిరోజు సింగరేణి ఏరియాను పరిశుభ్రంగా ఉంచే శానిటేషన్ స్వీంజర్స్, పరిశుద్ధ కార్మికులపై కనికరం లేకుండా పెర్మనెంట్ జాబ్ కోసం వచ్చే కార్మికులపై చేసే టెస్టులు ఈ కాంట్రాక్టు కార్మికులపై రుద్దడం ఏంటి..? మెడికల్ టెస్టు అయ్యాక జాబ్ గ్యారంటీ ఇచ్చే దమ్ము యాజమాన్యం దగ్గర ఉందా...? అని సూటిగా ప్రశ్నించారు. ముందుగా జాబ్ గ్యారంటీ సర్కులర్ రిలీజ్ చేసి ఆ తర్వాత మెడికల్ చెకప్ లు చేసుకోండి, మెడికల్ లివ్వులు ఇవ్వండి కార్మికులకు ఏదైనా డిసీస్ వస్తే వేతనంతో కూడిన మెడికల్ లివులు మంజూరు చేయండి. ఇవన్నీ సర్కులర్ రూపంలో సర్కులర్ రిలీజ్ చేసిన తర్వాత మెడికల్ చేయాలని, తెలంగాణ సింగరేణి ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఉద్యోగ భద్రత కై ఉద్యమాలు చేపట్టవలసి వస్తుందని, తెలంగాణ సింగరేణి ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కడారి సునీల్ హెచ్చరించారు.

వినాయక మండపలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రతినిధి **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** జమ్మికుంట పట్టణంలోని పలు వినాయక మండపాలను సతి సమేతంగా సందర్శించి జమ్మికుంట మండల ప్రజలు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మి రెడ్డి వారితోపాటు కౌన్సిలర్స్ పొన్నగంటి మల్లయ్య, బచ్చు శివ, సాయిని రవి బిరమాదేవి కసుభోజల వెంకన్న, సలీం, ఎగ్గడి శ్రీనివాస్, పొన్నం శీను, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

రామగుండం పోలీస్ కమిషనరేట్ లో
ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు....

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** :రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ లతో కలిసి, పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సీపీ స్వయంగా పోలీస్ సిబ్బంది, తబిత ఆశ్రమం, రామగుండం, మంథని డివిజన్ హ్యాండ్ క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ,బాలల సంరక్షణ ఆశ్రమం, గోదావరిఖని, లోని పిల్లలకి భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిది ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, మహా గణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నది లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి రమేష్ , బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు , ఏఆర్ ఏసీపీ సురేంద్ర ,ఏఓ అశోక్ కుమార్, వివిధ విభాగల ఇన్స్పెక్టర్ లు, పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోనీ సీఐ లు ఆర్ఐలు దామోదర్, మల్లేశం,సంపత్, శ్రీనివాస్ ఆర్ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

రేపల్లె **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** : చిన్నారులకు విలువలతో ఉన్న పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడి సూపర్వైజర్ రజనీ అన్నారు బుధవారం మండలంలోని పెట్టేరు ఎస్సీ 2 అంగన్వాడీ కేంద్రంలో అంగనవాడి పౌష్టికాహార మహాసయోత్సవాల్లో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని. అలాగే చిన్నతనం నుండి చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు ప్రతిరోజు చిన్నారులకు ఉడకబెట్టిన కోడుగుడ్డును తినిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిడిపిఓ మాణిక్యమ్మ సూపర్వైజర్ శివ జ్యోతి కార్యకర్తలు వాణి అరుణకుమారి మోహిని కుమారి పాల్గొన్నారు

మహాలక్ష్మి గణపతి హోమం నిర్వహించిన
గాంధీనగర్ అసోసియేషన్ సభ్యులు

హసన్ పర్తి మండలం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** : గాంధీనగర్ అసోసియేషన్ అధ్యక్షులు దికొండ బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మహాలక్ష్మి గణపతి మహా యజ్ఞ కార్యక్రమాన్ని రమేష్ శర్మ పూజారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఆ మహా గణపతి హోమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో ది కొండ బిక్షపతి దంపతులు, చెన్నూరి శ్రీనివాస్ దంపతులు, మరియు నల్ల కిరణ్, పోరండ్ల శ్రీకాంత్, కుంభాకర్ సాయికిరణ్, మెరుగు మొగిలి, ఎన్టీఆర్ కాలనీవాసులు, భక్తులు పాల్గొని యజ్ఞ కార్యక్రమనీ విజయవంతం చేశారు.

చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమం

శంకర్ పల్లీ మండలఅంతప్ప గూడ గ్రామ లో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పామేనా జ్యోతి భీమ్ భరత్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** : చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్పల్లి మండల పరిధిలో ని అంత పొగడ గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లామహిళా ఉపఅధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్ గణేష్ మండపం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వినాయకుని పండుగ శుభ సందర్భంగా చేవెళ్ల కాంసెన్సీ నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖసంతోషాలతో గణేష్ ఉత్సవాల పండుగను జరుపుకోవాలని ఆమె అన్నారు.ఆమె మాట్లాడుతూఅందరూ సంతోషంగా పండగజరుపుకోవాలని ప్రతి ఒక్కరికి విఘ్నేశ్వరుడైన ఆ మహాదేవుడి అనుగ్రహం పొందాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు .. మరియు వీరితో పాటు రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ సెక్రటరీ పుష్పాలత , శంకర్ పల్లీ మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి అన్న దానం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంతప్పా గూడ గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు....

ఒకటే జననం-ఒకటే మరణం

జీవితాన్ని సవాల్ గా తీసుకోవాలి కానీ క్షణికావేశంలో కడతేర్చుకోవడం నేరమే

కష్టాలు,కన్నీళ్ళు ఎదురైనా నీ దారి నువ్వే సాగిపో..నీ గమ్యం చేరుకో...వడ్డేపల్లి మల్లేశం

కరీంనగర్ బ్యూరో, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** : ఒక పొరపాటు జరిగితే సవరించుకోవడానికి మళ్ళీ మళ్ళీ అవకాశాలు వస్తాయి కానీ మనిషిగా పుట్టిన తర్వాత తప్పులు చేయడం సవరించుకోవడం పునరాలోచన చేయడం వంటి వాటికి ఆస్కారం లేకుండా ప్రతి అడుగు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.ఎందుకంటే జీవితం ఒకటే కనక.పుట్టిన నుండి చావు మధ్యన తీసుకునే నిర్ణయాలు మన వ్యక్తిత్వాన్ని,గౌరవాన్ని ,జీవన గమనాన్ని, నాగరికతను, సామాజిక చింతనను నిర్ణయిస్తాయి.మనిషిని మనిషిగా చూసేది ఈ అంశాల ప్రాతిపదికనే కనుక జీవితం చాలా విలువైనదని అందుకు తగిన విధంగా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అనుక్షణం క్షణక్షణం సద్వినియోగం చేసుకునే క్రమంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి తనకంటూ ఒక స్థానాన్ని పదులపరుచుకోవాలి.అంటే చరిత్రలో నిలిచిన మహనీయుల చరిత్రలను చదవడం మాత్రమే కాదు ప్రతి వ్యక్తి తనకంటూ ఓ చరిత్రను నిర్మాణం చేసుకోవడం కూడా అవసరం అని దీని అర్థం.భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ లి"జీవితంలో నిరాశ నిస్పృహకు తావూ ఉండకూడదని అదే సందర్భంలో తనకంటూ ఒక చరిత్రను నిర్మాణం చేసుకునే స్థాయిలో కృషి కొనసాగించాలని చేసిన సూచన గమనించదగినది.

క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు

మనిషి మెదడు యొక్క శక్తి అపారమైనది కానీ దానిని సద్వినియోగం చేసుకునే సమర్థత సమయస్ఫూర్తి మనందరి పైన ఆధారపడి ఉన్నది .ప్రతి నిర్ణయంలోనూ ఒక ప్రయోజనం , ప్రారంభం, ముగింపు అంటూ శాస్త్రీయంగా నిర్వచించుకోవడం ద్వారా ఎక్కువ ప్రయోజనాన్ని పొందడానికి ఆస్కారం ఉంటుంది. దానికి బదులు క్షణిక ఆవేశం, తొందరపాటు నిర్ణయాలు, ఆవేశపూరితమైనటువంటి ప్రవర్తన మనిషిని అగాధము లోకి నెట్టే ప్రమాదం ఉంటుంది .ఈ దుష్ఫరి నామాలు సంభవిస్తాయని తెలిసి కూడా మనిషి అప్పుడప్పుడు మొండితనముతో బాధ్యతారాహిత్యంగా ఇతరులు ఎంత చెప్పినా వినకుండా తన పని తానే చేస్తూ చివరికి కుమిలిపోయే ప్రమాదాలు అనేకం . వ్యక్తి యొక్క చిత్త ప్రవృత్తి గురించి మానసిక శాస్త్రవేత్తలు అనేక రకాలైన ఆలోచనలు చేయడంతో పాటు సూచనలు కూడా చేయడం జరిగింది .మనిషి సంఘజీవి అని అరిస్టాటిల్ చెప్పడం వెనుక ఎంతో పెద్ద వాస్తవ నిజ జీవితం సత్యం దాగి ఉన్నది . మనిషి ఒంటరిగా బ్రతకడం చాలా కష్టం, పదిమందిలో జీవించడం ఉత్తేజ కరమైన ఉత్సాహభారతమైన వాతావరణానికి కారణం అవుతుంది. తద్వారా పనిలో ఉల్లాసం ఉత్పత్తిలో ఆధిక్యం, ఆరోగ్యంలో అగ్ర భాగాన నిలబడడానికి ఆస్కారం ఉంటుంది .అనేక అవకాశాలు ఉద్యోగాలు వ్యాపారాలు ఆదాయము గౌరవము ఉన్నప్పటికీ కూడా అనేకమంది ప్రపంచవ్యాప్తంగా చిన్న చిన్న విషయాలను భూతద్దంలో చూసి చలించిపోయి ఇక జీవితం ఎందుకు అని ఆత్మహత్య చేసుకోవడాన్నీ మనం నిరంతరం గమనిస్తూ ఉన్నాం. బాలలతో సహా విద్యార్థులు, ఉద్యోగులు ,వ్యాపారులు, మానసిక శాస్త్రవేత్తలు, డాక్టర్లు ,నిపుణులు, కూలీలు, రైతులు, అన్ని రంగాలకు చెందిన వాళ్లు కూడా ఈ ఆత్మహత్యల బారిన పడడం చాలా ఆందోళన కలిగించే విషయం. పేదరికం ,అమాయకత్వం, అనాగరికత, అవమానాలు, ఆదాయం లేకపోవడం, గుర్తింపు లేకపోవడం వంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న వాళ్లు అనేకమంది ధైర్యంగా సాహసంగా జీవిస్తున్న సందర్భాలు ఉంటే అన్నీ ఉండి కూడా జీవితాన్ని సంతోషంగా అనుభవించలేని వాళ్లు కూడా ఆత్మహత్యల పాలవుతున్నారు . ఇక పేదరికం, ఉపాధి లేకపోవడం, వివక్షత వంటి సందర్భాలలో ఉన్న వాళ్ళు కూడా మృత్యు బారిన పడుతున్న విషయాన్ని కూడా మనం గ్రహించాలి.అంటే పేదరికం అవమానాలు వంటి అంశాలు కొంత కారణమైతే అనేక సందర్భాలలో అన్ని రకాల ఉన్నటువంటి వాళ్ళు కూడా మృత్యు బారిన పడుతున్న విషయాన్ని గమనించినప్పుడు ఇది మానసిక పరమైన బలహీనతగా గుర్తించవలసిన అవసరం ఉన్నది.భారతదేశములో 140 కోట్ల పైచిలుకు జనాభా ఉంటే ముఖ్యంగా అందులో ప్రపంచంలోనే అత్యధిక స్థాయిలో యువతను కలిగి ఉన్న దేశంగా మనకు చాలా గుర్తింపు ఉన్నది. కానీ ఇవాళ ఆత్మహత్యల బారిన పడుతున్న వారిని గమనించినప్పుడు ఎక్కువగా యువతనే కావడం అత్యంత విచారకరం . చనిపోయిన తర్వాత దృష్టికి వస్తున్న కారణాలను కనుక పరిశీలించినప్పుడు భార్య కాపురానికి

ఆలోచించు ఒక్క క్షణం...





రావడం లేదని, లేదా భర్త తాగి వచ్చి విపరీతంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, కుటుంబంలో జరుగుతున్న పోరును భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నామని అనేకమంది తమ వాంగ్మూలాలలో చెప్పడాన్ని మనం గమనించాలి . ఇక విద్యార్థుల విషయానికి వచ్చినప్పుడు అతి సున్నితమైనటువంటి అంశాలను కూడా చావుకీ మార్గంగా ఎంచుకోవడం చాలా విడ్డూరమైన విషయం., ఇది అత్యంత ప్రమాదకరమైన అంశం కూడా. విద్యార్థులు తమకు స్కూల్ డ్రెస్ కుట్టించలేదని , టీవీ చూస్తున్న సందర్భంలో అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల మధ్యన జరుగుతున్న వాగ్వాదము, పాఠశాలకు వెళ్ళమని తల్లిదండ్రులు మంజలించినార ని, లేదా ఉపాధ్యాయులు నిందించినారని , అలాగే ట్యూషన్ ఇతరత్రా కోచింగ్ వెళ్తున్న సందర్భంలో మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లుగా వాళ్లు ప్రకటించిన అంశాలను బట్టి మనకు తెలుస్తున్నది. ఇక దేశవ్యాప్తంగా గనక పరిశీలించినప్పుడు కార్మికులు రైతులు, చేతివృత్తుల వాళ్ళు, పేదవర్గాలు, సంచార జీవులు ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకోవడం ద్వారా ఆ కుటుంబాలు వీధిన పడుతున్న విషయాన్ని కూడా మనం గమనించవలసిన అవసరం చాలా ఉన్నది. కొన్ని గణాంకాలను పరిశీలించినప్పుడు 2018 నుంచి 2022 వరకు దేశవ్యాప్తంగా ఆత్మహత్యల కు పాల్పడిన వాళ్ల సంఖ్యను అంచనా వేసినప్పుడు 7 లక్షల 60,000 అంటే ఆందోళన కలగక మానదు ఏ రకంగా మానవ వనరులను ఈ దేశం కోల్పోతుందో మనం అర్థం చేసుకోవచ్చు. 2022లో ఆత్మహత్యలకు పాల్పడిన వారి శాతాన్ని వర్గాల వారిగా విశ్లేషిస్తే అన్ని రంగాల వాళ్లు కూడా ఏ లాంటి మినహాయింపు లేకుండా బలి కావడం ఆలోచించదగిన పరిణామం . వ్యవసాయ రంగంలోని వారు 6.6% , విద్యార్థులు 7.6% , నిరుద్యోగులు 9.2% ,వృత్తి నిపుణులు వేతన జీవులు ఉద్యోగులు 9.6% ,రోజువారి కూలీలు 26.4% , స్వయం ఉపాధి పొందుతున్న వాళ్లు 11.4% , ఇక మహిళలు 14.8 శాతం, ఇతరులు 14.3% అని జాతీయ నేర గణాంక సంస్థ నివేదిక ద్వారా తెలుస్తున్నది.

ఆత్మహత్యల నివారణ- కొన్ని ముందు జాగ్రత్తలు

ఒంటరిగా ఆలోచించడం, పదిమందిలో కలిసిపోవడానికి ఇష్టపడకపోవడం, ముభావంగా వ్యవహరించడం ,చేసిన తప్పులను సవరించుకోకుండానే తిరిగి తిరిగి ఆందోళనకు గురి కావడం , సమస్యలను తోటి మిత్రులు అభిమానులతో చెప్పుకోకపోవడం , నిరంతరం నిరాశానిస్పృహ లతో మాట్లాడడం వంటి లక్షణాలను గమనించినప్పుడు అలాంటి వాళ్లను 10 మందితో కలిసి పోయే విధంగా సర్దుబాటు చేయవలసిన అవసరం మనవందరి పైన ఉన్నది. .అలాంటి వాళ్ళ కోణంలోకి మనం వెళ్లి ఆలోచించడం, ప్రశ్నించడం, ఓదార్పు నివ్వడం, భరోసా కల్పించడం, కొన్ని ఉదాహరణల ద్వారా ధైర్యాన్ని నూరి పోయడం వంటి అంశాలు కూడా ఇలాంటి బలహీన సందర్భాలలో బాగా పనిచేస్తాయి. ఆత్మహత్యలు గల కారణాలు పరిష్కరించుకునే విధానం పైన మానసిక శాస్త్రవేత్తలు అనేక రకాలైన సూచనలు నిత్యం చేస్తూనే ఉన్నారు కానీ ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కనుక ఎవరికి వారిమి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు సమస్యను పెద్దదిగా చేయకుండా దృష్టి సారించినప్పుడు మాత్రమే ప్రమాదం నుండి బయటపడే ఆస్కారం ఉంటుంది . కుటుంబ సమస్యలు ,సంఘర్షణలు, వివాదాలు, అనేక గందరగోళాలకు దారితీస్తున్నటువంటి భార్యాభర్తల సంఘర్షణ కుటుంబ నేపథ్యము పైన పోలీస్ డిపార్ట్మెంట్ కానీ ఇతర మేధావులు నిపుణులు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వాళ్ల లోపల ఆత్మ స్థైర్యాన్ని నూరి పోయాలి .జీవితం పట్ల ఉన్నటువంటి చిన్న చూపు ఆందోళనలను తొలగించి ప్రతి విషయాన్ని సవాల్ గా తీసుకునే అలవాటును నేర్పించాలి. ముఖ్యంగా ఇలాంటి లక్షణాలను మనము బాల్య దశ నుండి పిల్లల్లో నూరిపోయడం వలన ధైర్య%శీ%గా ఆలోచించడం ,వివేచనతో కూడినటువంటి నిర్ణయాలు తీసుకోవడం, జీవితం యొక్క పలు పారిశ్వాలను అవగాహన చేసుకోవడం, కష్టసుఖాలను సమానంగా చూసే థా త్విక చింతనను నేర్పించడం వలన ఈ బలహీన క్షణాలకు ఆస్కారం లేకుండా కొంతవరకు చూడవచ్చు. ఆర్థికపరమైనటువంటి అంశాల వల్ల చనిపోతున్న వాళు ్ల కూడా లేకపోలేదు కుటుంబంలో ఆదాయం లేక అనేక అంశాలకు ఇబ్బంది పడుతున్నటువంటి సందర్భంలో పిల్లలు లేదా తల్లిదండ్రులు ఎవరైనా కావచ్చు కుటుంబాన్ని నెట్టుకు రాలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు కూడా అనేకం. అలాంటి పరిస్థితులు పేదరికము, నిరుద్యోగము, వివక్షత, అవమానాలు, ఉపాధి లేకపోవడం , అసమానతలు, అంతరాల, వివక్షత కొనసాగుతున్న అంశాలలో కుటుంబాలలో మాత్రం ప్రభుత్వాలు ముందు జాగ్రత్తగా ఆ కుటుంబాల ఆర్థిక సమస్యలను పరిష్కరించడం ద్వారా సామాజిక సమస్యలను చట్ట పరిధిలో సవరించుకోవడానికి అవకాశాలను కల్పించడం ద్వారా వారిలో ఆత్మ గౌరవాన్ని పెంచవచ్చు . ఇక రైతులు కూలీలు కార్మికులు లక్షలాదిమంది చనిపోతున్న సందర్భంలో వాళ్ళు ఎదుర్కొంటున్న ప్రాథమిక అంశాలను కొంతవరకైనా పరిష్కరించే ప్రయత్నం కుటుంబం, సమాజం, పాలకులు ఆయా పరిధిని బట్టి సహకరించడం చర్యలు తీసుకోవడం ద్వారా కొంతమంది ప్రాణాలైనా కాపాడానికి అవకాశం ఉంటుంది .జీవితము క్షణభంగురమని నిర్వచనం ఇస్తారు కానీ దానిని విశాలమైనటువంటి వేదికని, సుదీర్ఘమైనటువంటి జీవన గమనానికి ఆధార భూతమని, ప్రతి ఒక్కరు గ్రహించే విధంగా జీవితం యొక్క లోతుపాతులను అవగాహన కల్పించాలి. కష్ట సుఖాలలో సమానంగా జీవించడం , భవిష్యత్తు సవాళ్లను అధిగమించడానికి ధైర్యంగా వ్యవహరించడం , ప్రతి చిన్న అంశానికి కృంగిపోకుండా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో పాటు ధైర్యాన్ని నూరి పోయడం ద్వారా ప్రతి అంశం పైన సాధికారత సంపా దించవలసిన అవసరం ఉన్నది. .ముఖ్యంగా మహిళలు అవమానాలకు అత్యాచారాలకు కుటుంబంలో గృహహింసకు తట్టుకోలేక కొందరు కుటుంబ సభ్యులను బెదిరిం చడానికి మరికొందరు కూడా ఆత్మహత్య చేసుకున్న సందర్భాలను కూడా మనం గమనించాలి. ముఖ్యంగా ప్రతి కుటుంబం తమ వరకు మాత్రమే ఆలోచించకుండా సమాజంలో మిగతా కుటుంబాలతోని పోల్చుకోవడం ద్వారా ఒకరికొకరు అండగా నిలబడి సమస్యలొచ్చినప్పుడు సమీక్షించుకొని పరిష్కరించు కోవడంతోపాటు ఆసరాగా భావించినప్పుడు క్షణకాలపు దురాలోచనను అధిగ మించడానికి అవకాశం ఉంటుంది. ఎంతసేపు ఒంటరిగా ఉండడానికి ఇష్టపడతారో అక్కడ మానసిక వేదనకు గురవుతూనే ఉంటారు అని అర్థం చేసుకోవాలి. అందుకే" నవ్వుతూ బతకాలిరా నవ్వుతూ చావాలి రా" అనేటువంటి సినీ గేయం మనకెన్నో గుణపాటాలను నేర్పుతున్నది .ముఖ్యంగా సంతోషంతో పది మందిలో కలిసి ఆనందంగా జీవించినప్పుడు మనలో ఊహించకుండానే ఎండార్ఫిన్ హార్మోన్లు ఉత్పత్తి కావడం వలన మన ఆరోగ్యం మెరుగుపడుతుంది, మానసిక ఉల్లాసం కూడా కలుగుతుంది తద్వారా బలహీనతలను అధిఘ బీమించడానికి అవకాశం కూడా ఉంటుంది. ఈ అంశం ఎంత చెప్పుకున్నా జీవితాన్ని విశాలంగా అర్థవంతంగా ఆలోచించినప్పుడు మాత్రమే ఈ ఆత్మహత్యలకు చరమగీతం పాడవచ్చు. జీవితం యొక్క సారాంశాన్ని అనుభవించడానికి ఉత్సుకత పెంపొందించుకోవడమే పరిష్కార మార్గం .

గణేష్ నిమజ్జన, శోభయాత్ర, ట్రాఫిక్ రూట్ ఏర్పాట్లపై సీపీ పరిశీలన....
-పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్...

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** : రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, రామగుండం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ తో కలిసి పరిశీలన జరిపారు. వినాయక నిమజ్జనం గోదావరి వంతెనపై నుంచి జరుగనున్నదని కావున సిబ్బంది, బందోబస్త్ ఏర్పాట్లు, మంచినీటి వసతి, గజ ఈతగాళ్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు గురించి, రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో పాటు మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, జైపూర్ ప్రాంతాల నుంచి కూడా నిమజ్జనానికి గణనాథులు రానున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బంది కలగా కుండా నిమజ్జనం కు వచ్చే వాహనాల రూట్, వాటి ట్రాఫిక్ మళ్ళింపు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జనంకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం ఈసారి మరింత కట్టుదితమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరి టు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, శ్రీరాంపూర్ సిఐ మోహన్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, సింగరేణి అధికారులు, మున్సిపల్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ం

శానిటేషన్ పనులు పరిశీలించిన కమిషనర్ రమేష్ బాబు..

పొన్నూరు **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని 2, 21వ వార్డుల్లోబుధవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పర్యటించారు.ఇటీవల వర్షాలకు కాలువల్లో వ్యర్థాలు పేరుకొని నీరు పారుదలకు ఆటంకంగా ఉండటంతో సిబ్బంది పూడికతీత పనులకు ప్రారంభించారు. టిట్కో గృహ సముదాయాన్ని సందర్శించి నూరు శాతం శానిటేషన్ పనులు చేపట్టాలని కమిషనర్ ఇబ్బందికి సూచించారు. మున్సిపల్ సిబ్బందితోపాటు సచివాలయ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధుల నుంచి రక్షణపై విజ్ఞాన్ విద్యార్థుల అవగాహన.

పొన్నూరు **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విజయవాడ వరద ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలకు అధిక వర్షం, వరదల వచే కాలానుగుణ వ్యాధుల నుంచి రక్షణ ఎలా పొందాలో అవగాహన కల్పించారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన 280 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మూడు గ్రూపులుగా విడిపోయి విజయవాడ నగరంలోని తోట వారి వీధి, నందమూరి నగర్, ఇందిరా కాలనీల్లోని ప్రజలకు వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారని తెలియజేసారు. ఇంట్లో, పరిసరాల్లో దోమలు, ఈగలు లేకుండా చూసుకోవాలన్నారు. వరద సమయం కాబట్టి ఇంట్లో ఉన్న విద్యుత్ ఉపకరణములు జాగ్రత్తగా వినియోగించాలన్నారు. ఇంటి లోపల, ఇంటి బయట, రోళ్లు వంటి సామాగ్రిలో నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని తాగాలని, ఆహార పదార్థాల పైన మూతలు ఉంచాలని, కూరగాయలు, పండ్లను మంచి నీటితో కడిగిన పిమ్మటే ఉపయోగించాలని సూచించారు. అతిసార వ్యాధి లక్షణాలు ఉన్న ఎడల ఇంటి వద్ద లభించే ద్రవ పదార్థాలు తీసుకోవాలని లేదా దగ్గరలోని ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. వరద సమయం కాబట్టి వరద నీటితో పాటు పాములు, తేళ్లు మొదలగునవి ఇంటి పరిసర ప్రాంతాల్లోకి చేరి ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. దోమలు ఇంట్లోకి రాకుండా ప్రతి రోజు సాయంత్రం తలుపులను, కిటికీలను మూసి వేయాలన్నారు. వరద సహాయక చర్యల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్మెస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్స్, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.ం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్,బ్యాగ్స్ వితరణ

చొప్పదండి, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్** : మండలంలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్ క్లబ్ అఫ్ కరీంనగర వారు విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్,స్కూల్ బ్యాగ్స్ వితరణ చేయడం జరిగింది.కార్యక్రమంలో లయన్ కంభం ప్రసాద్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని స్టీల్ వాటర్ బాటిల్స్ విద్యార్థులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ప్రోగాం చైర్మెన్ లయన్ చిదూర సురేష్,లయన్ ముక్కాశరత్ కృష్ణ లయన్,మ్యాడం శివకాం లయన్ బట్టు వినోద్ తదితర లయన్ క్లబ్ సభ్యులు,పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు.పి.శ్రీధర్, ఓ.శ్రీవాణి, యం.శారదా, డా?బి.మల్లికార్జున్,యస్.ఉమాదేవి. సీఆర్.పి సురేందర్ పాల్గొన్నారు.

మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యం.

-విద్యార్థులు సెల్ఫోన్, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.

-మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తాం.

-షి టీమ్ అధికారి శ్రీలత, పట్టణ సిఐ వరగంటి రవి.

హైదరాబాద్ నియోజకవర్గ జమ్మికుంట **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యమని మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి అండగా షి టీమ్ అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షీ టీం అధికారి శ్రీలత పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల కాకతీయ మహిళ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మహిళల పట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించ కూడదని అలా చేస్తే వారికి చట్టంలో కఠినమైన శిక్షలు ఉంటాయని వారు తెలిపారు. మహిళలకు అండగా షి టీం ఎప్పుడూ పనిచేస్తూ ఉంటుందని ఏ సమస్య వచ్చిన స్థానిక పోలీసులకు గాని షీ టీం అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. విద్యార్థి దశ నుండే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇప్పటినుండే కష్టపడి చదువుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అంతేకాకుండా సెల్ఫోన్ కు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. సెల్ఫోన్ వాడకం ద్వారా మంచి ఎంత ఉందో అంతకంటే ఎక్కువగా చెడు ఉంటుందని కాబట్టి సెల్ఫోన్ అవసరాన్ని బట్టి మాత్రమే వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మీకు ఎప్పుడు ఎలాంటి సమస్యలు ఉన్నా మీ తల్లిదండ్రులకు కానీ మీ గురువులకు లేదా స్థానిక పోలీసులకు షీ టీం సభ్యులకు తెలపాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి...

రాష్ట్ర ప్రభుత్వ ఆర్ బీ ప్రత్యేక కార్యదర్శి ని కలిసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ...

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నియోజకవర్గ ప్రాంతాన్ని రోడ్లు అభివృద్ధి చేసేందుకు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి హరిచందన దాసరి కి, మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్చం అందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు ఈ ప్రాంతాన్ని రోడ్ల అభివృద్ధి చేసేందుకు సహకరించాలని ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి హరి చందన దాసరి ని ఈరోజు హైదరాబాదులోని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ. పెద్దపల్లి జిల్లా ఏర్పాటు అనంతరం రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మరింత రోడ్ల అభివృద్ధి చేసేందుకు తగినన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆర్ అండ్ బి నుంచి నిధులను సకాలంలో మంజూరు చేసి నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరించాలని కోరారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఈ ప్రాంతానికి తగినన్ని నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో స్పెషల్ సెక్రటరీ హరి చందన దాసరి స్పందించి, తగినన్ని నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు సంక్షేమ పథకాల అమలుతో పాటు అర్హులైన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

మృతుని కుటుంబాని పరామర్శించిన బండి రజని కుమార్

హసన్ పర్తి మండలం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండలంలోని సిద్దాపురం గ్రామ నివాసి ఈరోజు బొక్క ప్రమోద్ గుండె నొప్పి తోటి అకాల మరణం చెందడం జరిగింది విషయం తెలుసుకొని సిద్దాపురం గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్,సిద్దాపురం మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కిరణ్ కుమార్, మల్లారెడ్డిపల్లి సొసైటీ వైస్ చైర్మన్ ముల కలపల్లి జయశంకర్,జట్టికుమారస్వామి, లోకును తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ గుర్రం నీరజ

చొప్పదండి, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** పట్టణంలోని గణేశ్ నగర్ లో వినాయక మండపం వద్ద బుధవారం రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ హాజరై పూజలు చేసి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పెంటి భూమయ్య,కొక్కుల రాంమోహన్,రాంచంద్రం నారాయణ,గౌడ లక్షయ్య,కస్తూరి చంద్రశేఖర్,వెంకటెశం చెటిపెల్లి నరెందర్,బాలి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక పునర్నిర్మాణ ప్యాకేజీపై ప్రత్యేక దృష్టి ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు బ్యాంకర్ల మద్దతు అవసరం.

ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ఫైనాన్స్) జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఆర్థిక పునర్నిర్మాణ ప్యాకేజీ ద్వారా వీలైనంత అధిక మద్దతు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని.. ప్రభుత్వరంగ బ్యాంకులతో పాటు ప్రైవేటు బ్యాంకులు కూడా బాధిత ప్రజలకు భరోసా కల్పించడంలో కీలక భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ఫైనాన్స్) జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన కోరారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రభుత్వ అదనపు కార్యదర్శి (ఫైనాన్స్) జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు, ఆర్‌బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా వరద ప్రభావిత ప్రజలకు బ్యాంకుల ద్వారా అందించాల్సిన సహాయసహకారాలకు ప్రతిపాదనల రూపకల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా జె.నివాస్ మాట్లాడుతూ వరద ప్రభావం వల్ల నష్టపోయిన ప్రజలకు తగిన సహాయం అందించి.. తిరిగి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వీలుగా చేయిపట్టి నడిపించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అని.. రీషెడ్యూలింగ్‌కు మించి సహాయసహకారాలు అందించాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని.. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న వివిధ మార్గాల ద్వారా మద్దతిచ్చేందుకు బ్యాంకర్లు కృషిచేయాలన్నారు. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం ప్రకృతి విపత్తు జిల్లాకు చేకూరే ప్రయోజనాలతో పాటు

వరద ప్రభావిత ప్రజలకు



అదనపు ప్రయోజనాలు కల్పించాల్సిన అవసరముందని.. ఇందుకు ప్రభుత్వం ఆర్‌బీఐతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించారు. రుణాల రీషెడ్యూలింగ్, వినియోగ రుణాల్లో వెసులుబాటు, కొత్త రుణాల మంజూరుకు సంబంధించి వరద ప్రభావిత ప్రాంతాల్లోని బ్యాంకు శాఖలు తమ పరిధిలో ఇప్పటికే వివిధ రకాల రుణాలు పొందినవారు, వినియోగ రుణాలు పొందిన వారు, రుణాల మొత్తం, రుణ ఖాతాలు, జరిగిన నష్టం విలువ తదితర వివరాలతో సమాచార నిధి (డేటా బేస్) రూపొందించాలని..ఇందుకు తమ సర్వేయర్స్, అసెసర్స్ వంటి ఫీల్డ్ సిబ్బందిని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి కూడా సమాచారం అందుబాటులో ఉంటుందని.. ఈ మొత్తం సమాచారాన్ని మదించి పునర్నిర్మాణ ప్యాకేజీపై ప్రతిపాదనలు రూపొందాల్సి ఉందని నివాస్ వివరించారు.

సమష్టి భాగస్వామ్యంతో బాధితులకు భరోసా:

వరద ప్రభావంతో కష్టాల్లో ఉన్నవారిని గట్టెక్కించడంతో ప్రభుత్వ యంత్రాంగంతో బ్యాంకులు కలిసి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. బాధితులకు ఆర్థికంగా అండగా నిలబడటంలో బ్యాంకులు కీలకపాత్ర పోషించాలని కోరారు. రుణాల రీషెడ్యూలింగ్‌పై ఇప్పటికే జిల్లాస్థాయి డీసీసీ సమావేశం నిర్వహించడం జరిగిందని.. ముఖ్యమంత్రి కూడా బ్యాంకులు, బీమా సంస్థలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారని, త్వరలో ఆయన అధ్యక్షతన మరో సమావేశం ఉంటుందని వివరించారు. ఉన్న రుణాలను మెరుగైన ప్రయోజనాలతో రీషెడ్యూలింగ్ చేయడంతో పాటు అవసరం మేరకు కొత్తగా వర్కింగ్ క్యాపిటల్ రుణాలు కూడా మంజూరు చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో ఎల్‌డీఎం కె.ప్రియాంక, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

కోల్ బెల్ట్ లో పవర్ ప్లాంట్ ఏర్పాటు గురించి సీఎం పర్సనల్ సెక్రెటరీ మానిక్ రాజ్ కన్నన్ ను కలిసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...

సానుకూలంగా స్పందించిన సీఎం పర్సనల్ సెక్రటరీ...

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న 1,800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ విషయంలో అన్ని విధాల సహకరించాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్సనల్ సెక్రటరీ మానిక్ రాజ్ కన్నన్ ను స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు హైదరాబాదులోని ఆయన క్యాంపు ఆఫీసులో కలిసి పుష్పగుచ్చం అందించారు. గత ప్రభుత్వాలు చేయలేని విధంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. విద్యుత్ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన విధి విధానాలు, ముందస్తు ప్రణాళికలు, అవసరమైన వనరుల గురించి కాసేపు చర్చించారు. విద్యుత్ ప్లాంటు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆయనకు తెలియజేశారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అందుకు ఆయన స్పందించి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలి యజేశారు.

సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ ను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ...

హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో బుదవారం సంస్థ సీఎండి బలరాం నాయక్ ను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించారు. పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి గురించి ఇటీవల గోదావరిఖనికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మరింత దోహదపడతారని పేర్కొన్నారు. ఇదే క్రమంలో రామగుండం ప్రాంతంలో హైడల్ ప్రాజెక్టు ఏర్పాటుతోపాటు 1,800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు తొలిగా అడుగు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో సింగరేణి సంస్థ తమ వంతు పూర్తి సహకారాన్ని అందజేయాలని సిఎండి ని శాసనసభ్యులు కోరారు. ఇందుకు గాను స్పందించిన సీఎండీ సాధ్యా సాధ్యాలను పరిశీలించి, ప్లాంటు ఏర్పాటుకు యాజమాన్యం తరపున సహకరిస్తామని పేర్కొన్నట్లు శాసనసభ్యులు తెలియజేశారు.

ముంపు ప్రాంతంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పర్యటన

-వరద బాధితులకు అండగా ఉంటాం ప్రజలకు నిత్యావసర సరుకులు

-నీట మునిగిన పంటల పరిశీలన నష్టపోయిన అందరినీ ఆదుకుంటాం

-ఏపీలో కృష్ణా నదికి ఎన్నడూ రానంత వరద..ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** వీరులపాడు మండలంలో అల్లూరు, పెద్దాపురం ,జుజ్జురు,వెల్లంకి గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేశారు. ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. దశాబ్దాల కాలంలో ఇటువంటి విపత్తును ఎన్నడూ చూడలేదన్నారు. సీఎం చంద్రబాబు కార్యదక్షత వల్లే నేడు ముంపు బాధితులు ఈ విపత్తు నుంచి గట్టెక్కారని తంగిరాల సౌమ్య అన్నారు. అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులు వరద సహాయక చర్యల్లోనే ఉన్నారన్నారు. సీఎం చంద్రబాబు పది రోజుల పాటు కలెక్టరేట్లోనే ఉండి వరద సహాయక చర్యలపై పర్యవేక్షించారన్నారు. వరదల వల్ల అపార నష్టం సంభవించిందన్నారు. లక్షలాది ఇళ్లు నీట మునిగాయని.. మొత్తం వరదల్లో లక్షల మంది ఇబ్బందులు పడ్డారన్నారు. పంటలు,రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయని సౌమ్య పేర్కొన్నారు. ఇంకా ఎన్యూమరేషన్ కొనసాగుతోందని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతు, బాధితులకు కూటమి ప్రభుత్వం పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కూటమి నాయకులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో నే ఆరోగ్యం: సూపర్వైజర్ పద్మావతి.

పొన్నూరు **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆరెమండ గ్రామంలో బుధవారం అంగన్వాడి కేంద్రంలోపోషకాహార మహోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి సెక్టార్ సూపర్వైజర్ జి పద్మావతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులు ఎక్కువగా పోషకాహారం తీసుకున్న ఆరోగ్యంగా ఉంటారని ఆమె పేర్కొన్నారు. పాలు, గుడ్డు ,ఆకుకూరలు తీసుకోవడం వలన పోషక విటమిన్లు అధికంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో తక్కువ ఖర్చులతో ఎక్కువ పోషకాలు కలిగిన ఫుడ్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. గ్రామంలోని అంగనవాడి కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. పాఠశాల హెచ్ఎం కే లక్ష్మీ సుజాత హిమబిందు రిటైర్డ్ ఉపాధ్యాయుడు కే భవన్నారాయణ , వైద్య సిబ్బంది శ్రీలత, దుర్గా, షేక్ ఆయేషా సుల్తాన్, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

నవాబుపేట్ మోడల్ స్కూల్ కళాశాలలో వినాయక నిమజ్జనం కు ఆట పాటలతో బయలుదేరిన విద్యార్థులు..!!

నిమజ్జనం లో పాల్గొన్న కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండల కేంద్రంలో ని మోడల్ స్కూల్లో నవరాత్రి ఉత్సవాలు భాగంగా పాఠశాలలో ని కళాశాల హాస్టల్లో వినాయక మండపం ఏర్పాటు చేసి గత ఐదు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి కళాశాల విద్యార్థులు ప్రతిరోజు ఆట పాటలతో గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆట పాటలతో కోలాటాలు, మరియు కూచిపూడి నాట్యాలు నిర్వహించి విద్యార్థులంతా ఆనంద ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్టల్ వార్డెన్ మాలిష్ నాగమణి ఆధ్వర్యంలో వినాయకుని పండుగ ఉత్సవాలు గత ఐదు రోజులు ఘనంగా నిర్వహించామని విద్యార్థులు అన్నారు. వార్డెన్ నాగమణి మాట్లాడుతూ హాస్టల్లో గత ఐదు రోజుల నుండి ఉదయం సాయంత్రం ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి మా కళాశాలలో ఉన్న విద్యార్థులు అందరూ దైవ దర్శనం చేసుకొని మునుముందు అందరూ పై చదువులకు వెళ్లే విధంగా విగ్నేశ్వరుడు విద్యార్థులు అందరికి మంచి భవిష్యత్తు తో విద్యార్థులందరూ ఎంచుకున్న లక్ష్యాలను పొందే విధంగా చేరుకోవాలని అన్నారు. అధ్యాపకులుగా కావాలని ఆమె కోరినారు.

కళాశాలలో అధ్యాపకులు అందరూ ఆట పాటలతో విద్యార్థులందరినీ ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఆటలు పాటలు, కోలాటాలు, పెరుగు బసంతం, ఆడుకుంటూ విద్యార్థులు నిమజ్జనానికి బయలుదేరారు కళాశాలలో ఐదు రోజుల నుండి రకరకాల స్వీట్లు పంచుతూ నిమజ్జనం రోజు అన్నదాన క్రమాన్ని నిర్వహించిన హాస్టల్ వార్డెన్ నాగమణికి తోటి అధ్యాపకులు మరియు కళాశాల విద్యార్థులుధన్యవాదాలు తెలిపారు వినాయక నిమజ్జనం కార్యక్రమాలు పాలు పంచుకున్న మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ సత్య సిద్ధార్థ, అధ్యాపకులు సురేష్, నరేష్, కొండల్ రెడ్డి, దివ్యశ్రీ, కళాశాలలోని హాస్టల్ సిబ్బంది, ఏఎన్ఎం రాఘవి, జ్యోతి, బుచ్చమ్మ, కవిత, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణ వీధిలో అన్నదాన కార్యక్రమం

చొప్పదండి, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** పట్టణంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ వీధిలో 23 వ వార్షికోత్సవం సందర్భంగా బుదవారం రోజున వినాయకుని పూజలో మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం నీరజ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతే కాకుండా అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పిల్లలు, ప్రజలు పాల్గొన్నారు.

రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో...

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం...

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** స్థానిక ప్రధాన చౌరస్తాలో రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో... వడ్ల టెండర్ లారీ అసోసియేషన్ ఇప్పిచ్చిన శుభ సందర్భంగా లారీ యజమానుల సంక్షేమ సంఘం సభ్యులు ప్రధాన చౌరస్తాలో బాణాసంచాలు కాల్చి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. వడ్ల టెండర్, ఎన్టిపిసి లో లోడింగ్ కూడా లారీ సంఘానికి ఇప్పించారూ, అలాగే బొగ్గు లోడింగ్ కూడా ఆర్ ఎఫ్ సి ఎల్ లోడింగ్ ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే ది మాకు ఎల్లవేళలా వెన్నంటి ఉండి ,మా లారీ అసోసియేషన్ కుటుంబాలను ఆదుకుంటున్న మహా నాయకుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కడారి సంతోష్ రావు, దామోదర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ, బాబురావు, జాయింట్ సెక్రెటరీ, నరసింహారెడ్డి, కోశాధికారి, ఇన్చార్జి బొద్దుల శ్రీనివాస్, వైద్య శ్రీనివాస్, మేడి శ్రీనివాస్, చల్ పూరి సతీష్ మాదారపు హరీష్, నవీన్, సీతయ్య, పాండురంగారావు, గౌరవ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు 5 నెలల బకాయి జీతాలు చెల్లించాలి

-26 వేల రూ,ల కనీస వేతనం చెల్లించాలి

-ఏఐటీయూసీ డిమాండ్

-పేట జిల్లా ఆసుపత్రి ముందు కార్మికుల నిరసన

అమరచింత **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ తదితర సిబ్బందికి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 26 వేల రూ,ల కనీస వేతనం చెల్లించాలని, నారాయణపేట జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ, సూపర్వైజర్ సిబ్బందికి గత 5 నెలలుగా పెండింగ్ లో ఉన్న బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా ఆసుపత్రి ముందు ఏఐటీయూసి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సూపరింటెండెంట్ గారికి వేతనాల విషయమై వినతి పత్రం అందించారు.ఇచ్చే అరకొర వేతనాలు కూడా ప్రతి నెలా చెల్లించకుండా 5,6 నెలలకు ఒకసారి చెల్లిస్తే అప్పులు చేసుకొని కార్మికులు ఎట్లా బతుకుతారని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న 5 నెలల బకాయి వేతనాల ను వెంటనే చెల్లించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ (ఐ హెచ్ ఓ) సూచనల మేరకు సుప్రీంకోర్టు ఆదేశాల కు అనుగుణంగా 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని కొండన్న డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ తో పాటు యూనియన్ సభ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చికిలింతలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం

రాజవొమ్మంగి, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని చికిలింత,చికిలింత కోలని గ్రామాల్లో డాక్టర్ యామిని ప్రియా ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో యామిని ప్రియా మాట్లాడుతూ భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి మురళి,హెచ్ వి రమణ,హెల్త్ అసిస్టెంట్ రాజు బాబు,ఏఎన్ఎం సింహాద్రి,104డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివ కనకరాజు ఆశాలు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీ గారిని కలిసిన భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు

ఎటపాక **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్అసోసియేషన్. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి, 21 సంవత్సరాలు, అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారతదేశానికి బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను మరియు వీసా ఖర్చులకు గాను, రెండు లక్షల రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసి ఉంది.ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు రెండు లక్షల 50వేల రూపాయలు అవసరమవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు ఎన్నో వ్యయ ప్రయాసాలు పడి అతనికి సమకూర్చి పంపించడం జరిగింది. ఈసారి సౌత్ ఆఫ్రికా లో జరిగే పోటీల కోసం అవసరమయ్యే రెండు లక్షల రూపాయలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనా రెడ్డీ గారిని కలిసి అభ్యర్థించి నివేదించటం జరిగింది.నీకూ తప్పకుండా ఆర్థిక సాయం చేస్తాము, నువ్వు మాత్రం సౌతాఫ్రికా లో జరగబోయే కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ లో తెలంగాణ కు గోల్డ్ మెడల్ తీసుకుని రావాలని శివసేనా రెడ్డీ గారు మోడెం వంశీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) మోడెం వంశీ(ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

వలస ఐలయ్య భౌతిక దేహానికి పూలమాల వేసిన గురుమూర్తి శివకుమార్



హసన్ పర్తి మండలం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** హసన్పర్తి నేతాజీ శిశుమందిర్ పాఠశాల కస్పాండెంట్ ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి వలుస జ్ఞానేశ్వర్ తండ్రి వలుస అయిలయ్య ఈరోజు శివైక్యం చెందారు విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఐలయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆకుతోట శాంతరం కర్ణ, మేకల హరిశంకర్, మిత్రులు,ఉపాధ్యాయులు, నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు

కష్టమొచ్చిన ప్రతిఒక్కరి నష్టాన్నీ గణిస్తాం

-ఎవరైనా మిగిలి ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

-ఈనెల 12న సచివాలయంలో సంప్రదిస్తే

-ఎన్యూమరేషన్ బృందాన్ని పంపి వారి నష్టాన్నీ నమోదుచేస్తాం

-ప్రజలను బాధనుంచి గట్టెక్కించేందుకు అన్ని విధాలా సహాయసహకారాలు

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,**సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** విజయవాడ, పరిసర వరద ప్రభావిత ప్రాంతాల్లో గృహాలకు, వ్యాపార వాణిజ్య ఆస్తులకు జరిగిన నష్టాన్ని యాప్‌లో నమోదుచేసే ప్రక్రియ అర్బన్ ఏరియాలో దాదాపు పూర్తికావొచ్చిందని, గ్రామీణ ప్రాంతంలోనూ శరవేగంగా జరుగుతోందని.. అయితే ఇంకా ఎవరైనా మిగిలిఉంటే వారు ఈ నెల 12న తమ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయాన్ని సంప్రదిస్తే ఎన్యూమరేషన్ బృందాన్ని పంపి, నష్ట నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. కలెక్టర్ సృజన బుధవారం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ వరద ప్రభావంపడిన 32 వార్డులు, అయిదు గ్రామాల్లో రక్షణ, ఉపశమన చర్యలు విజయవంతంగా చేయడం జరిగిందని.. ఇప్పుడు పునరావాస చర్యలను ప్రణాళికాయుతంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నెల 9వ తేదీన నష్ట నమోదు ప్రక్రియ ప్రారంభించామని, బాధితులను ముంపు నష్టాల నుంచి బయటపడేసేందుకు ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 2,32,000 కుటుంబాలకు సంబంధించిన నష్ట గణాంకాలను నమోదు చేయడం జరుగుతోందని.. ఒకవేళ ఇల్లు విడిచి బయటికి వెళ్లినా, ఎన్యూమరేషన్ బృందం ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో లేకున్నా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఈ నెల 12వ తేదీన తమ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయ కార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. నష్ట గణనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్లలో సబ్ కలెక్టర్ కార్యాలయం (0866 2574454), విజయవాడ మున్సిపల్ కార్యాలయం (8181960909) సంప్రదించి ఎన్యూమరేషన్‌ను పూర్తిచేయించుకోవచ్చని వివరించారు. నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు తదితర ప్రాంతాల్లోనూ ఎన్యూమరేషన్‌కు బుధవారం మధ్యాహ్నం యాప్ అందుబాటులోకి వచ్చిందని.. ఈ ప్రాంతాల్లోనూ నష్టగణనను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిచేస్తామని కలెక్టర్ సృజన తెలిపారు.

అన్ని విధాలా అండగా నిలిచేందుకు కృషి:

రిలీఫ్ అంటే కేవలం ఆహారం, ఆర్థిక సహకారమే కాకుండా బాధితులకు ఎన్ని విధాలా సహాయం అందించాలో అన్ని విధాలా సహాయస హకారాలు అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని.. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాధితులకు చేసే సహాయం రియాక్టివ్‌గా కాకుండా ప్రో యాక్టివ్‌గా (క్రియాశీలంగా) ఉండాలని ముఖ్యమంత్రి నిర్దేశించారని.. ఈ క్రమంలోనే బాధితుల వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎలక్ట్రికల్ రిపేర్లు వంటివి చాలా తక్కువ ధరలో చేయించడం జరుగుతోందని.. అవసరమైతే ప్రభుత్వమే రాయితీతో ఇవన్నీ చేయించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుల సౌకర్యార్థం అందుబాటులో ఉంచిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అందరూ సమష్టిగా విజయవాడను పూర్వ స్థితికి తీసుకొచ్చేందుకు కృషిచేద్దామని కలెక్టర్ సృజన పిలుపునిచ్చారు.

టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం....

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** స్థానిక గోదావరిఖనిలోని గాంధీనగర్ లో ఉన్న టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా, బుదవారం అన్నదాన కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్సై హరిప్రసాద్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ముజీబ్ ఖాన్ ,సమ్మిరెడ్డి ,సంజీవరెడ్డి ,సత్యం, మాతంగి శివరాజ్ ,బండి రమేష్ ,సిరాజ్ చోటు, యూసుఫ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలి..!!

-వికారాబాద్ జిల్లామాల మహానాడు రాష్ట్రకార్యదర్శి బి శివరాజ్..!!

-అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ కు వినతిపత్రాన్ని అందించిన జిల్లామాలమానాడు!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి**సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మాల మహానాడు సంఘం సభ్యులు ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేసి ఎస్సీ సామాజిక వర్గాలకు తగిన న్యాయం చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శివరాజ్ పేర్కొన్నారు. బుధవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా, పునరాలోచన చేయాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ లింగా నాయక్ కు జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో మెమొరండం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వర్గీకరణ విషయంలో పునరాలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్ని రాష్ట్రాల మెజారిటీ ఎంపీ లు డిమాండ్ చేస్తున్నారన్నారు. వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని , ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం కోర్టులకు లేదని చట్టసభలకు మాత్రమే ఉందన్నారు. చట్టసభలు సైతం రాజ్యాంగాన్ని పరిగణలోకి తీసుకొని ఎస్సీ సామాజిక వర్గాలకు తగిన న్యాయం చేయాలన్నారు. వెనకబడిన ఎస్సీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటా యించాలన్నారు. అన్నదమ్ముల ఉన్న ఎస్సీలను వర్గీకరణ పేరుతో విడ గొట్టకుండా వారి అభివృద్ధి కోసం చట్టసభల్లో చర్చలు జరిపి తగిలి న్యాయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని కోరారు.ఈ కార్యక్రమం మాల మహానాడు నాయకులు బీ వెంకటేష్, గలయ్య . రాజు, యాదయ్య, ఎడ్ల సురేష్, శ్రీనివాస్, అంజిలయ్య, గోపాల్, నర్సింలు తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు టి బొజ్జయ్య మాష్టారుకు ఘనసన్మానం

సన్మాన కార్యక్రమంలో అవార్డు గ్రహీతను కొనియాడిన ఎంఇఓలు,తోటి సిబ్బంది,ప్రజాప్రతినిధులు

రాజవొమ్మంగి, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో తెలుగు మాష్టారు గా విధులు నిర్వహిస్తున్న టి బొజ్జయ్య ను సెప్టెంబర్ 5 న గురుపూజోత్సవం రోజున డివిజన్ స్థాయిలో రంపచోడవరంలో పిఓ చేతులు మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు తీసుకొన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ,ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన మండల ఎంఇఓలు సత్యనారాయణ దొర,సూరయ్య రెడ్డి,ఎస్ సి ఆర్ పిలు,యూటీఎఫ్ నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత టి బొజ్జయ్య ను శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ, ఎంఇఓలు సత్యనారాయణ దొర,సూరయ్య రెడ్డి, తెదేపా పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు, స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణీ,ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,యూటీఎఫ్ నాయకులు పైడిమల్లి తదితరులు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల అంకితభావంతో విద్యాబోధనలు నిర్వహిస్తారని,అటు సోషల్ యాక్టివిటీస్ లో కూడా చురుకుగా పాల్గొంటారని,ఇటీవల ఓఎన్జీసీ ద్వారా విద్యార్థులకు బెంచ్ లు ఏర్పాటు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించాలని కొనియాడారు ఇలాంటి అవార్డులు డివిజన్ స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయితో పాటు రాష్ట్ర స్థాయిలో కూడా మరిన్ని అవార్డు తీసుకోవాలిని వక్తలు ఆకాంక్షించారు అలాగే పాఠశాలలో ఇంటర్మీడియట్ కు ఉపాధ్యాయులు కొరత అధికంగా ఉండటంతో వృత్తి రీత్యా తెలుగు సబ్జెక్ట్ బోధిస్తూ మిగిలిన సబ్జెక్ట్ పై కూడా విద్యార్థులకు బోధనలు నిర్వహించారని పాఠశాల హెచ్ ఎం తెలియజేశారు ఈకార్యక్రమంలో బొజ్జయ్య మాట్లాడుతూ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు,కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

సైకిల్ భోజన షేడ్స్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తాం:తెదేపా పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరాజు

రాజవొమ్మంగి, **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో బొజ్జయ్య మాష్టారు సన్మాన కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా రాజవొమ్మంగి మండల టిడిపి పార్టీ కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు హాజరై మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం సమయంలో భోజనం తినేందుకు విద్యార్థులు ఎండకు వానకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సైకిల్స్ పెట్టుకునేందుకు కూడా అవస్తలు పడుతున్నామని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తెలపడంతో ఈ విషయంపై మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి ఆదేశాల మేరకు సాధ్యమైనంత త్వరగా విద్యార్థులు భోజనాలు తినేందుకు,సైకిల్స్ పెట్టుకునేందుకు వీలుగా శాశ్వత పరిష్కారార్థం రేకు షేడ్స్ నిర్మించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి పంచాయతీ సర్పంచ్ గొల్లపూడి రమణీ,మండల ఎంఇఓలు సత్యనారాయణ దొర,సూరయ్య రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ,ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,వైస్ చైర్మన్ చీడి వెంకట రమణ,కమిటీ సభ్యులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

జిల్లాస్థాయి బేస్ బాల్ పెద్దపల్లి జిల్లా జట్టుకు ఎంపికైన, పొట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు....

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** అంతర్గాం మండలం పొట్యాల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల ఒకటవ తేదీన జరిగిన జిల్లా స్థాయి జూనియర్ ఇంటర్ బేస్ బాల్ సెలక్షన్స్ లో ప్రతిభ కనబరిచి ,పెద్దపెల్లి జిల్లా జట్టుకు పొట్యాల స్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం సంగీత తెలిపారు. ఈ సందర్భంగా ఎం.సంగీత మాట్లాడుతూ. ఈనెల 14వ. తేదీ నుండి 16వ. తేదీ వరకు నిర్మల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ ఛాంపియన్ పోటీలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు ఎం.సంగీత తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సంగీత, పాఠశాల చైర్మన్ ఎం విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ ఆర్ తిరుపతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. పెద్దపల్లి జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు జి.స్నేహ, ఎం. ఐశ్వర్య, కే.గణేష్, ఏ.అరవింద్, జి.రాజ్ కుమార్, ఐ.అభిలాష్ లు ఎంపికయ్యారు.

సుగాలి కాలనీవాసుల స్వచ్ఛంద సేవా.

పొన్నూరు **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా, పెద్దకాకాని మండలం వెనిగండ్ల గ్రామం సుగాలి కాలనీలో గత నెల రోజుల కిందట డ్రైనేజీ కాలువల కోసం గుంతలు తవ్వారు. తవ్వి వదిలేశారు. కాలనీవాసులు గుంతలు పుర్చండి మహాప్రభో అన్న కాంట్రాక్టర్ పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ గుమాస్తా ఊరిలో మేము వినాయక చవితి బొమ్మ ఉరేగింపు కి పోవడానికి దారి లేదు అందుకే మేమే ఆ తుమ్ములని పెట్టుకున్నాము అని ముందుగా తెలిపారు. బుధవారం సుగాలి యూత్ సభ్యులు వేసి గుంతలను పూడ్చారు.

సమాచార హక్కు చట్టంపై హసన్ పర్తి మండల తాసిల్దార్ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యం

హసన్ పర్తి మండలం**సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండలంలోని 65 డివిజన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన రేనుకుట్ల దుర్గాప్రసాద్ మాదిగ అను నేను గత రెండు నెలల క్రితంఅనగా 16/7/24 సమాచార హక్కు కోసం ఎమ్మార్వో కి నాకు కావలసినటువంటి సమాచారాన్ని కోరగా అట్టి దరఖాస్తును ఇన్వార్డులో ఇవ్వమన్నారు అక్కడున్నటువంటి సిబ్బంది స్టాంపు వేసి రిసీవ్డ్ ఇచ్చినారు 11/9/24 నేటికీ 55 రోజులు కావస్తుందని దరఖాస్తుపై సమాచారం ఇవ్వండి అని సంబంధిత అధికారి దగ్గరికి వెళ్ళగా కంప్యూటర్లో చూసి రికార్డులు చూసి అసలు ఈదరఖాస్తు ఇన్ వార్డు పుస్తకంలో మీ పేరు పైన ఎలాంటి నమోదుకాలేదు అని చెప్పగా తదుపరి ఎమ్మార్వో చల్ల ప్రసాద్ ని విచారణ కోరగా ఎమ్మార్వో జిరాక్స్ పేపర్ ఇవ్వండి సంబంధించిన నెంబర్ వేసి ఇస్తాము అన్నారు ఇంత నిర్లక్ష్యం ఒక పత్రిక విలేకరికే ఇలా జరిగినప్పుడు సామాన్యుల పరిస్థితి ఏంటి అదే సమయంలో ఈ సమాచార హక్కు చట్టం పై ఉన్నటువంటి అధికారులు ఆర్డీవో కలెక్టర్ తదితర అధికారులు ఇంత నిర్లక్ష్యంపై స్పందించాలని కోరారు

ఎయిడ్స్ అవగాహన సదస్సు

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** జమ్మికుంట మండల పరిధి లోని అవగాహనతోనే ఎయిడ్స్ అంతం హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండడం వల్లనే ఆ వ్యాధిని అంతం చేయవచ్చునని, ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ డిఎస్ఆర్సి కౌన్సిలర్ బత్తుల బబిత అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులచే ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బబిత మాట్లాడుతూ వృత్తిలో భాగంగా చాలా రోజులపాటు ఇంటిని వదిలి సుదూర ప్రదేశాలకు వెళ్లవలసి వస్తుందని, అలాంటి సమయంలో పర స్త్రీలతో కలవడం వల్ల హెచ్ఐవి వచ్చే అవకాశాలు ఉన్నాయని డ్రైవర్స్ కు తెలియజేశారు. హెచ్ఐవి సోకిన వ్యక్తులు అధైర్య పడకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకొని సరియైన మందులు వాడడం ద్వారా ఆ వ్యాధిని పెరగకుండా చూడవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి అనేకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి ఆరోగ్యంతో పాటు మంచి కుటుంబాన్ని ఏర్పరచుకొని ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని దీని ద్వారా మన శరీరంలో ఉన్న రుగ్మతల గురించి తెలుసుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, అధ్యక్షులు రామస్వామి, ప్రధాన కార్యదర్శి రియాజ్ తోపాటు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తు చేసిన ఆగని భూకబ్జాలు

హసన్ పర్తి మండలం**సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం ఎల్లాపూర్ 65 డివిజన్ లోగల సర్వే నంబర్316 గల భూమి 4 ఎకరాల 20 గుంటలు అంగడి స్థలం గురించి 9/1/24 హైదరాబాద్ ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన ఇంతవరకు కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంవల్ల చుట్టు ప్రహరీ గోడ అనగా కనీలు,బిల్లలు, పాతుతా ఉంటే21/4/24 నాడు వర్ధన్నపేట ఎమ్మెల్యే కు తెలియజేయగా ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు ఇట్టి పనిని పోలీస్ అధికారుల చే ఆపించారు ఈరోజు కొంతమంది అనగా ఈగ దామోదర్ కు, సంబంధించిన వ్యక్తులు10 మంది తీగల భరత్ గౌడ్ వారికి సంబంధించిన వారు ఒక జెసిబి ని తీసుకువచ్చి చెట్లను తొలగిస్తున్నారు ఇట్టి జెసిబి నెంబర్ తో పనిచేస్తున్నారు వారిని వివరణ కోరగా గ్రామస్తులమైన మేము ఇది అంగడికి సంబంధించిన భూమి అని ప్రశ్నించగా మీ దగ్గర ఉన్నటువంటి పేపర్లు తెమ్మని మాకే చెపుతున్నారు ఇది గతంలో అంగడి స్థలమని చెప్పిన మీరు సంబంధిత అధికారులను కలవండి మాకు పట్టా పాస్ బుక్కులు ఉన్నాయని చెపుతున్నారు ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలని గ్రామస్తులు మరియు ప్రభుత్వం చేపట్టబోయే డబల్ బెడ్ రూమ్ లకు ప్రభుత్వసంబంధిత వాటికి ఈ స్థలాన్ని ఉపయోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం విన్నపం తెలియజేస్తున్నాం కనుక ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులు స్పందించి ఈ స్థలాన్ని కాపాడవలసిందిగా తెలియజేస్తున్నారు

ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి..

ఎటపాక సెప్టెంబర్11జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కృష్టవరం గ్రామ పంచాయితీ గొందిరాజుపేట కు చెందిన కౌలూరి సూరిబాబు వయసు 41 సంవత్సరములు బుధవారం మధ్యాహ్నం తన పశువులు కాస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి తోటపల్లి వాగు ప్రవాహంలో పడి మృత్యువాత పడ్డాడు. తోటి పశువుల కాపరులు, గ్రామస్తులు గమనించి మృతదేహాన్ని వెలికి తీశారు.స్థానిక మహిళా పోలీస్,వీఆర్వో మృతుడు ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భద్రాచలం ఏరియా హాస్పిటల్ కి తరలించారు.కాగా మృతుడికి భార్య నాగమణి తో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు, పెద్దబ్బాయి పుట్టకతోనే మూగవాడిగా జన్మించాడు.ఇంటికి పెద్ద దిక్కు ఐన భర్తను కోల్పోవడంతో కుటుంబం తీవ్ర శోకసముద్రంలో మునిగిపోయింది.

నగర పాలక సంస్థ కార్యాలయంలో

బుధవారం పాలక వర్గ 15వ. సర్వ సభ్య సమావేశం...

ఆర్ ఎఫ్ సి ఎల్ అంశంతో సహా మొత్తం 23 అంశాలతో అజెండా ప్రవేశ పెట్టిన నగర మేయర్...

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** రామగుండం నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం పాలక వర్గ 15వ. సర్వ సభ్య సమావేశం జరిగిది. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ. రామగుండం నగరంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రి శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా శంఖు స్థాపన చేసుకున్న వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయని అన్నారు. సుమారు 8 వేల కోట్ల అంచనా వ్యయంతో రామగుండం కు 800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రి శ్రీధర్ బాబు కు , పట్టువద లకుండా సాధించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కౌన్సిల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరాన్ని మోడల్ సిటీ గా తీర్చిదిద్దడానికి ప్రజలు భాద్యతగా వ్యవహరించి చెత్తను తడి చెత్త , పొడి చెత్త గా ఇంటి వద్దనే వేరు చేసి విభజించడంతో పాటు, ఆరు బయట వేయకుండా మున్సిపల్ సిబ్బందికి , వాహనాలకు అందించాలని అన్నారు. చెత్త రోడ్లు , కాలువల్లో వేసిన వారికి ఇక నుండి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంట్లో విధిగా కనీసం ఒక చెట్టయినా పెంచాలని అన్నారు. ఫూట్ పాత్ లను ,రోడ్లను దురాక్రమణ చేయవద్దని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆదేశాలననుసరించి, కౌన్సిల్ అజెండా లో ఈ అంశాలను పొందుపర్చినట్లు తెలిపారు. కాగా విష పూరిత రసాయన వ్యర్థాలను బయటకు వదిలిన ఆర్ ఎఫ్ సి ఎల్ పై తగు చర్యలు తీసుకోవాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ, పలువురు సభ్యులు ప్లకార్డులతో పోడియం వద్దకు వచ్చారు.ఎమ్మెల్యే ఆదేశాలతో తాను , కమిషనర్ కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించడంతో పాటు విష రసాయనాలు కాలువలోకి వదలడం పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యాన్ని హెచ్చరించినట్లు మేయర్ తెలిపారు. గందర గోళం ఏర్పడిన నేపథ్యంలో 15 నిమిషాల పాటు సభను మేయర్ వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తరువాత ఆర్ ఎఫ్ సి ఎల్ అంశంతో సహా మొత్తం 23 అంశాలతో అజెండా ప్రవేశ పెట్టారు. సానిటేషన్ వర్కర్స్ సొసైటి కి చాలా ఏళ్లుగా ఎన్నికలు జరగలేదని ,పలువురు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా నిబందనలననుసరించి, ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ సి హెచ్ శ్రీ కాంత్ హామీ ఇచ్చారు. వీధి దీపాల నిర్వహణా సంస్థ ఇ ఇ ఎస్ ఎల్ సంస్థ పట్టించుకోని పరిస్థితులలో డివిజన్ లలో వీధి దీపాల సమస్య పరిష్కారానికి ,నగర పాలక సంస్థ పలు చర్యలు తీసుకుంటున్నదని కమిషనర్ వివరించారు. టెండర్ పిలిచి అర్హత పొందిన ఏజెన్సీ ద్వారానే చీపుర్లు తెప్పించడం జరుగుతుందని, మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు , కార్పొరేటర్లు , కో ఆప్షన్ సభ్యులు , నగర పాలక సంస్థ తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఖబర్దార్ కౌశిక్ మాటలు కాదుచేతలు కావాలి

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుండి చీరలు గాజులు సంస్కృతి మొదలవ్వాలి.....

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** జమ్మికుంట మండలం లోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నుండే చీరలు గాజులు సంస్కృతి మొదలవ్వాల ని కరీంనగర్ జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ బండి మల్లేష్ అన్నారు టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు గాజులు చీరలు వేసుకోవాలన్న కౌశిక్ రెడ్డి మాటల పై బండి మల్లేష్ ఘాటు గా స్పందించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో భార్యను కూతుర్ని అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి శవ యాత్ర రాజకీయం చేసి శవాలపై పేలాలు ఏరుకున్నట్లు ఎన్నికల్లో గెలిపించకుంటే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటాం అని ఓట్లు అడుక్కున్నారని అలా గెలిచి కౌశిక్ రెడ్డి గెలుపే కాదని ప్రజాస్వామ్యాన్ని ఎలక్షన్ నిబంధనల్ని తుంగలో తొక్కిన వ్యక్తి నీతులు చెపుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు గా ఉంది అని ఇతనికి ఎమ్మెల్యేల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మల్లేష్ అన్నారు గత కెసిఆర్ ప్రభుత్వం 38 మంది ఇతర ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లాగా కొన్నందుకు ముందు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు కు గాజులు చీరలు సంస్కృతి హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించాలి ని ప్రజలు కోరుకుంటున్నారని అందుకు కౌశిక్ రెడ్డి సిద్ధంగా ఉండాలని బండి మల్లేష్ అన్నారు

అంధకారంలో ఆమదాలవలస పట్టణ గ్రామాల్లోవీధిలైట్లు లేక ఇబ్బందులు

ఆమదాలవలస **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** పట్టణంలో వీధి దీపాలు వెలగకపోవడంతో చీకట్లు ముసురుకున్నాయి. గడచిన కొంతకాలం నుండి రాత్రి వేళలో వీధి దీపాలు వెలగకపోవడంతో అంధకారంగా మారి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పురపాలక సంఘం పరిధిలోని 23 వార్డులలో కూడా పూర్తి స్థాయిలో వీధి దీపాలు రాత్రి వేళలో వెలగకుండా కొన్ని మాత్రమే నామమాత్రంగా వెలుగుతున్నప్పటికీ పురపాలక సంఘ అధికారులు పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని పలు గ్రామాల్లో లక్ దరిద్ర నగరంగా మారిందని మున్సిపల్ అధికారుల తీరుపై నిరసన పట్టణ గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వీధి దీపాలపై ప్రశ్నిస్తూ పట్టణంలోని మరికొన్ని వార్డులకు చెందిన ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో కూడా వీధి దీపాలు వెలగక పోవడంతో రాత్రివేళ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని దీనిపై పలుమార్లు అధికారులకు మున్సిపల్ సిబ్బందికి తెలియజేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో శాసనసభ్యులు కూన రవికుమార్ మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో పట్టణంలోని వీధి దీపాలపై అధికారులను ప్రశ్నించరట .ఎల్ఈడి వీధి దీపాల కాంట్రాక్ట్ ఒప్పంద కాలం పూర్తి అయ్యిందని అందుకే వీధి దీపాల లోటు కొంతమేర ఉన్నట్లు అధికారులు ఎమ్మెల్యే కు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రవికుమార్ తక్షణమే మున్సిపల్ నిధులతో 23 వార్డుల్లో కూడా వీధి దీపాలను అమర్చాలని సూచించినప్పటికీ నేటికీ అది కార్యరూపం దాల్చకపోవడం పట్ల పట్టణ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు కురుస్తున్న వర్షాలతో వీధి రహదారులన్ని జలమయం కావడంతో పాటు డ్రైనేజీలు కూడా పూర్తిస్థాయిలో ప్రవహించి రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నదని మురుగనీటిలో క్రిమి కీటకాలు విషసర్పాలు సంచరించడంతో భయాందోళనలకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాత్రి వేళలో వీధి దీపాలు లేకపోవడంతో పట్టణ ప్రాంతమంతా కారు చీకటిగా మారడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలుపుతున్నారు. పట్టణంలోని వార్డులలో సమస్య ఒక మాదిరిగా ఉన్నప్పటికీ శివారు ప్రాంత వార్డులలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు లేకుండా ఏళ్లు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు కనీసం స్పందించడం లేదని శివారు వార్డు ప్రాంత ప్రజలు మున్సిపల్ అధికారుల తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

కె.మన్నయ పేటలో అన్నదానం

ఆమదాలవలస**సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** మున్సిపాలిటీ పరిధిలో ఆరో వార్డు సప్త పురాలు కె. మన్నయ్య పేట గ్రామం లో ఈ రోజు కమిటీ సభ్యుల చిన్న పిల్లలు ఆధ్వర్యంలో కూన లక్ష్మీనారాయణ దంపతుల వారి కుటుంబ సభ్య లతో గణపతి విగ్రహాన్ని బహుకరించిఅలాగే అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ అన్న ప్రసాదాన్ని చుట్టూ ప్రక్కల ప్రాంతాల వారు వచ్చి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రతీ ఒక్కరూ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు యూత్ పాల్గొన్నారు.

రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతాం

- పెద్ద గనగళ్ల వాని పేట వద్ద కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ స్వప్నల్ దినకర్, ఎమ్మెల్యే గొండు శంకర్
- బోట్లపై వెళ్లి నదీ పరివాహక ప్రాంతంలో కోత ప్రాంతాలు పరిశీలన

శ్రీకాకుళం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** నాగావళి నదిలో వరద వరద ఉధృతికి కోతకు గురవుతున్న పెద్ద గనగళ్ళవానిపేట వద్ద సముద్ర తీర ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం పరిశీలించారు. గ్రామస్తుల సమాచారం మేరకు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని బోట్లపై వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నదీ ప్రవాహం తన దిశను మార్చుకోవడం వలన సముద్ర ప్రాంతం కోతకు గురవుతుందని చెప్పారు. దీనివలన గ్రామానికి కూడా వరద ఉప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. చాలావరకు సముద్రతీరం కోతకు గురైనట్టు గుర్తించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ ప్రాంతంలో రక్షణ కూడా నిర్మాణం చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపుతామని కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. గత కొన్ని నీళ్లుగా ఈ సమస్య ఉందని, ప్రజలు ఆందోళన చెందవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామస్తులకు చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో పార్కులను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే బీచ్ ను సుందరంగా తీర్చిదిద్ది పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీలు ఇచ్చారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గ్రామస్తులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు మత్స్యకారు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు మత్స్యకారులకు లాభం చేకూర్చే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు వివరించారు. వీరితోపాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, మత్స్యకారులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు సదరం క్యాంపు నిర్వహణ....

రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వెల్లడి...

రామగుండం **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** నేడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగులకు సంబంధించిన "సదరం క్యాంపు" గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని, రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రకటనలో తెలియజేశారు. రామగుండం నియోజకవర్గానికి సంబంధించి వివిధ కేటగిరీలలో వికలాంగులైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి సర్టిఫికెట్ల నిమిత్తం నేడు గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోనే క్యాంప్ కొనసాగుతుందని సూచించారు. గత ప్రభుత్వం హయాంలో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లి ఇబ్బంది పడిన వికలాంగుల విషయాన్ని ,ప్రిన్సిపల్ సెక్రటరీ తో పాటు ఉన్నత వైద్యాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే స్థానికంగా ఉన్న వికలాంగులకు ఇక్కడే అన్ని పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. గత పదేళ్ళ క్రితం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని లోనే సదరం క్యాంపు కొనసాగించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వికలాంగులను ఇబ్బందులకు గురి చేసిందని పేర్కొన్నారు. సదరం క్యాంపు ను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అక్రమంగా నిర్మించిన డబ్బాలను తొలగించండి

కోట్ పల్లి **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** కోట్ పల్లి మండల కేంద్రంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఇచ్చిన గడువులోగా తొలగించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కోటపల్లి ఎంపీడీవో డానియల్ తెలిపారు. ఈ విషయమై ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కోటపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ చుట్టూరా ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే విధంగా అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేయడంతో బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు మల్లేందుకు ఇబ్బందికరంగా మారడంతో పాటు అంబేద్కర్ కు ఆనుకుని మరికొందరు రేకుల షెడ్డులు ఏర్పాటు చేయడం, మరికొందరు నాళాలపై రేకుల షెడ్లు వేయడం పట్ల స్థానికులు పలుమార్లు తమకు ఫిర్యాదు ఇచ్చారని, తాము ఒకటి, రెండుసార్లు అక్రమ నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన నోటీసులను పట్టించుకోకుండా.. వేసుకున్న అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడంతో బుధవారం నాడు మరోసారి చెప్పడం జరిగిందన్నారు. వీరికి చివరిసారిగా గురువారం నోటీసులు అందిస్తామని, 18 వ తారీకు లోపల స్వతహాగా ఎవరు ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డులు వాళ్లు తిరగించాలని, లేనియెడల 19వ తేదీన పోలీసు బందోబస్తు మధ్యన ఎవరికి సమాచారం ఇవ్వకుండా తొలగించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి అందరూ సహకరించి స్వతహాగా తొలగించాలని కోరారు.

ఓ వ్యక్తికి జైలు శిక్ష

కోట్ పల్లి **సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** గత వారం రోజుల క్రితం తప్పు తాగి పోలీస్ స్టేషన్ లోకి వచ్చి పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై స్రవంతి తెలిపారు . ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కోటపల్లి మండలం కంకణాలపల్లి గ్రామానికి చెందిన కావలి రాజు అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం కంకణాలపల్లి గ్రామంలో ఓ కుక్క చనిపోయిన విషయమై అదే గ్రామానికి చెందిన కొందరితో గొడవకు దిగి తాగిన మైకంలో ఫిర్యాదు చేసేందుకు కోటపల్లి పోలీస్ స్టేషన్కు వచ్చాడు. ఫిర్యాదు చేసి వెళ్లవలసిన ఆ వ్యక్తి తాగిన మైకంలో పోలీస్ స్టేషన్కు వచ్చి పురుగుల మందు తాగి చనిపోతానని పోలీసులను భయపెడుతూ దురుసుగా ప్రవర్తించాడు. తాగిన వ్యక్తి దురుసుగా ప్రవర్తించిన పోలీసులు సమయమనం పాటించి నచ్చజెప్పేందుకు ప్రయత్నం చేసిన వినకుండా మరింత హల్చల్ చేశాడు. అట్టి వ్యక్తిని పట్టుకొని నేడు కోర్టులో హాజరు పరచగా దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి రెండు రోజుల జైలు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు.

జూలపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న రఘువీర్ సింగ్

జూలపల్లి,**సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ :** జూలపల్లి మండల కేంద్రంలో, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రశాంత్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు జూలపల్లి ఎస్ఐ శ్రీధర్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటతో, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన రఘువీర్ సింగ్ ని మరియు ఇతర నాయకులను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు నాయకులు కొంజర్ల వెంకటయ్య, లోక రవీందర్ రెడ్డి, గడ్డం నర్సింహారెడ్డి, భగవాన్ సింగ్, సింగిరెడ్డి జలపతి రెడ్డి, బెజ్జంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా హితం కోసం యుద్ధం తప్పడం లేదు

ఏలూరు: గడిచిన ప్రభుత్వం చేసిన తప్పుల వలన బుడమేరు విజయవాడ అతలాకుతలమైందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజ్ కట్టి 70 ఏళ్లు అయ్యిందన్నారు. ప్రకాశం బ్యారేజ్ పై అనేక ప్రాజెక్టులు వచ్చాయన్నారు. అయినా వాతావరణంలో మార్పుల వలన పెద్దఎత్తున నీరు వచ్చిందన్నారు. బుడమేరుకు గండ్లు పడినా గత ప్రభుత్వం పూడ్చలేదన్నారు. అప్పటి టీడీపీ పనులను సైతం రద్దు చేశారన్నారు. తరువాత వారు కూడా సొంతంగా పనులు చేయలేదన్నారు. ఆక్రమణలను రిజిస్ట్రేషన్లు చేసి అక్రమాలు చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని చంద్రబాబు పేర్కొన్నారు. అందువల్లనే బుడమేరుకు వరద వచ్చినా తట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. బుడమేరు వరద అడ్డుకట్ట వేయడానికి ఒక యుద్ధమే చేశామన్నారు. ఏ మాత్రం సిగ్గుపడకుండా ఒక రాజకీయ పార్టీ మాట్లాడుతోందన్నారు. మూడు బోట్లను ఒకటిగా కట్టి కృష్ణానదిలో వదిలారన్నారు. ఎప్పుడు అవి వెళ్ళాయో తెలీదని వారంటున్నారన్నారు. బాబాయిని చంపేసి మాకు తెలీదన్న అన్న వారు.. బోట్లు ఎవరు వదిలారో తెలీదన్నారని చంద్రబాబు పేర్కొన్నారు. వైసీపీ రంగులు, నంబర్లు చూసి అవి ఎవరివో తెలుసుకున్నామన్నారు. ఆ బోట్లు ప్రకాశం బ్యారేజ్ గేట్లను గుద్దితే, లంక గ్రామాలు ఏమయ్యేవని ప్రశ్నించారు. వైసీపీ పేపరు పెట్టి విషం చిమ్ముతోందన్నారు. ప్రజలు మమ్ములను గెలిపించారు కాబట్టి, వారిని నాశనం చెయ్యాలని చూస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి పార్టీ దేశంలో ఎక్కడా ఉండదన్నారు. నేరస్తులు రాజకీయాల్లోకి వస్తే ఇలాగే ఉంటుందన్నారు. తాను రాజకీయాలను పక్కనపెడితే, వీరి తాట తీయడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. ఒక రాజకీయ పార్టీ ఆఫీసుపై దాడి చేసిన వారిని అరెస్టు చేస్తే విమర్శలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఒక నేరస్తుడితో రాజకీయం చేయక తప్పడం లేదన్నారు. ప్రజా హితం కోసం యుద్ధం తప్పడం లేదన్నారు. గత ప్రభుత్వంలో వరదలు వస్తే మిమ్మల్ని పరామర్శించారా? అని నిలదీశారు. చివరకు తన దెబ్బకు పరదాలు కట్టుకుని తిరిగే వ్యక్తి బురదలోకి దిగాడన్నారు. వరదల వలన దెబ్బతిన్న వరి పంటకు హెక్టారుకు రూ.25వేలు ఇవ్వాలని భావిస్తున్నామన్నారు. ఇలాంటి వ్యవస్థ తమకు వద్దని వైసీపీని ఓడించి, వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు.

మహాన్ నగరానికి సమీపంలో ఉన్న రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాలో నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు భూములు కోల్పోతున్నారు..!!

తెలంగాణ రాష్ట్రం ముఖ్య కార్యదర్శికి వినతి పత్రాన్ని సమర్పించిన పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు సింపుల సత్యనారాయణ రెడ్డి.!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ : బీదర్– మహేశ్వరం మీదుగా నిర్మాణం జరగనున్న 765 పవర్ ట్రాన్స్మిషన్ లైన్ ద్వారా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాలోని రైతులు భూములు కోల్పోతున్నారు. ఈ భూములు అన్ని కూడా హైదరాబాద్ మహానగరానికి సమీపంలో ఉండడం మరియు త్వరలో నిర్మంచబోయే రీజనల్ రింగ్ రోడ్డు కు అతీసమిపంలో ఉండడంతో భవిష్యత్తులో ఈ భూముల ధరలు బాగా పెరిగే అవకాశం ఉన్నందున ఒక్కో టవర్ కు 20 లక్షలు మరియు లైన్ కారిడార్ కు మరో 20 లక్షలు నష్టపరిహారం బీదర్– మహేశ్వరం మీదుగా నిర్మాణం జరగనున్న 765 పవర్ ట్రాన్స్మిషన్ లైన్ ద్వారా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాలోని రైతులు భూములు కోల్పోతున్నారు. ఈ భూములు అన్ని కూడా హైదరాబాద్ మహానగరానికి సమీపంలో ఉండడం మరియు త్వరలో నిర్మంచబోయే రీజనల్ రింగ్ రోడ్డు కు అతీసమిపంలో ఉండడంతో భవిష్యత్తులో ఈ భూముల ధరలు బాగా పెరిగే అవకాశం ఉన్నందున ఒక్కో టవర్ కు 20 లక్షలు మరియు లైన్ కారిడార్ కు మరో 20 లక్షలు నష్టపరిహారం చెల్లించే విధంగా నాలుగు జిల్లాల కలెక్టర్లను అదేశంచిలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ని కోరిన తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి మరియు చేవెళ్ల కాంసెన్సీ నాయకులు

సాక్షి కథనాలను ఖండిస్తూ కూటమినేతల సమావేశం

వేటపాలెం, సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ : ఇటీవల సాక్షి దినపత్రికలో స్థానిక ఎమ్మెల్యే మద్దూరి మాలకొండయ్య పై ప్రచురించిన డబ్బు కొట్టు బదిలీ పట్టు అనే శీర్షికను ఖండిస్తూ బుధవారం సాయంత్రం మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు దోగిపర్తి బాలకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వరదలకు అతలాకుతలమైన విజయవాడ నగరంలో సహాయక చర్యలు నిమగ్నమైన ఎన్ డి ఏ కూటమి చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పై నిరాధారమైన ఆరోపణలతో పత్రికలో వచ్చిన కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న తమ ఎమ్మెల్యే మాల కొండయ్య పై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా లేనిపోని తప్పుడు కథనాలు ప్రచురిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గత నాయకులు వల్ల చీరాల ప్రజలు ప్రశాంతత కోల్పోయారని అందుకే విద్యా ప్రదాత మాల కొండయ్యను గెలిపించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆర్కె నాయుడు, జనసేన పార్టీ చేనేత వికాస విభాగ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు బుద్ధి శ్రీహర్ష, తోట అశోక్ చక్రవర్తి, నూతక్కి రాకేష్, షేక్ హురూం భాష, కలేషా, కట్ట వినయ్ కుమార్ పాల్గొన్నారు.

అన్యాయం జరిగిన సెక్యూరిటీ కార్మికునికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన

–బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ : మేడ్చల్ నియోజకవర్గంలోని కాలాకాల్ ఏరియాలో "మహాలక్ష్మి ప్రొఫైల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో సెక్యూరిటీ కార్మికుడు రాజేంద్ర సింగ్ గత ఐదు సంవత్సరాల నుండి సెక్యూరిటీ గా డ్యూటీ చేయడం జరుగుతుంది... ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ డ్యూటీ నుంచి ఏ కారణం లేకుండా తీసివేయడం జరిగింది... సెక్యూరిటీ రాజేంద్ర సింగ్ అనే కార్మికుడికి రావలసిన ఐదు సంవత్సరాల గ్రాడ్యుయేట్, బెనిఫిట్స్, ఇవి ఏమీ ఇవ్వకుండా, ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ రాజేంద్ర సింగ్ సెక్యూరిటీ కి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ పంపించేవారు, కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి సెక్యూరిటీ కార్మికునికి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "మహాలక్ష్మి ప్రొఫైల్ ప్రైవేట్ లిమిటెడ్," కంపెనీ దగ్గరికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి సెక్యూరిటీ కి రావలసిన వేతనం, గ్రాడ్యుయేట్స్, బెనిఫిట్స్, గురించి పలుమార్లు చర్చించి, సెక్యూరిటీ రాజేంద్ర సింగ్ కి రావాల్సిన గ్రాడ్యుయేట్, బెనిఫిట్స్, వేతనం మొత్తం కలిపి 80/– వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ కార్మికుడు రాజేందర్ సింగ్ మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

తాండూర్ పట్టణం లోని వినాయకుల నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డిబందోబస్త్ లో పాల్గొనే పోలీస్ అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ : తాండూర్ పట్టణం ప్రాంతంలో వినాయకుని నిమజ్జనంలో పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి. ఆయనం మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని వినాయక నిమజ్జనం లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు అధికారులు ఉంటారని ప్రజలకు హామీ ఇచ్చారు. విగ్నేశ్వరుని నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు కలిగిన డి.ఎస్.పి కి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది కి సమాచారం ఇచ్చినట్లయితే మా సిబ్బంది అందుబాటులో ఉండి ఎలాంటి గొడవలు ఇబ్బందులు కలవకుండా నిమజ్జనం హాయిగా జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి , వికారాబాద్, పరిగి, తాండూర్, డీటీసీ, ఏ ఆర్ డి ఎస్ పి అధికారులు,11 మంది ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు, 12 మంది సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు, ఇతర అధికారులు(ఎస్సై లు, హెడ్ కానిస్టేబుల్ లు, పోలీస్ కానిస్టేబుల్ లు మరియు హోం గార్డ్స్ అధికారులు)281 మంది మొత్తం 310 మంది అధికారులు ఇట్టి బందోబస్త్ లో పాల్గొనడం జరుగుతుంది.ద



–పలుచోట్ల పెద్దపెద్ద గోతులు –జాతీయ రహదారిపై పరిస్థితి మరింత దారుణం –ప్రమాదాలకు గురవుతున్న వాహన చోదకులు –మరమ్మతులకు రూ.12 కోట్లతో జీవీఎంసీ అధికారుల ప్రతిపాదన

వర్షాలకు దెబ్బతిన్న రహదారులు

ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలో పలు రహదారులు పెద్ద పెద్ద గోతులతో దారుణంగా తయారయ్యాయి. దీంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వాహన చోదకులను అప్రమత్తం చేసేందుకు భారీ గోతులు ఉన్నచోట స్థానికులు కొందరు కుర్చీలు, చెట్ల కొమ్మలను అడ్డుగా ఉంచుతున్నారు. బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడిన రెండు వాయుగుండాల ప్రభావంతో నగరంలో గత 15 రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈనెల 6,7,8 తేదీల్లో అయితే ఎడతెరిపిలేకుండా భారీవర్షం పడింది. వర్షం నీటితో రోడ్లన్నీ చిన్నపాటి చెరువులను తలపించాయి. ఆ నీటిలో నుంచే భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో తారు, పిక్కలు లేచిపోయి గోతులు ఏర్పడ్డాయి. వాహనాల తాకిడికి కొన్నిచోట్ల గోతులు పెద్దవిగా మారిపోయాయి. జాతీయ రహదారిపై పరిస్థితి అయితే మరింత దారుణంగా తయారైంది. వాహన చోదకులు గోతులను తప్పించే యత్నంలో కొందరు పక్క నుంచి వెళ్లే వాహనాలను ఢీకొంటున్నారు. మరికొందరు భారీ వాహనాల వెనుక వెళుతూ...రోడ్డుపై ఏర్పడిన గోతులను గమనించక అదుపుతప్పి పడిపోతున్నారు. నగరంలోని అంతర్గత రహదారుల పరిస్థితి కూడా అదే మాదిరిగా తయారైంది. శివాజీపాలెంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ క్యాంపు కార్యాలయం సమీపంలో వర్షం నీరు నిలిచిపోవడంతో రోడ్డు కుంగిపోయింది. రోడ్డు మధ్యలో భారీ గొయ్యి ఏర్పడింది. వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతుండడంతో స్థానికులు కొందరు గొయ్యిపై పాడైపోయిన వెదురు కుర్చీని ఉంచారు. పిఠాపురం కాలనీ ఆంధ్రా బ్యాంకు రోడ్డు కూడా వర్షం నీరు నిలిచిపోవడం కారణంగా కుంగిపోవడంతో గొయ్యి ఏర్పడింది. వాహన చోదకులు ఆ గొయ్యిని గమనించకుండా ప్రమాదాలకు గురవుతున్నారు. మద్దిలపాలెం ఆర్టీసీ డిపో ఎదురుగా జాతీయ రహదారిపై రోడ్డుపై భారీ గొయ్యి ఏర్పడింది. మద్దిలపాలెం సీఎంఆర్ సెంట్రల్ పక్కన ఉన్న బస్‌బే ఎదురుగా రోడ్డుపై భారీ గొయ్యి ఏర్పడడంతో వాహన చోదకులు గుర్తించేందుకు వీలుగా గోతిలో కర్రలు పెట్టారు.

పుతిన్ నిన్ను లంచ్‌లో తినేస్తాడు.. ట్రంప్‌తో డిబేట్‌లో హ్యారిస్ ఆరోపణ

ఫిలడెల్ఫియా: అమెరికా అధ్యక్ష అభ్యర్థులుగా పోటీపడుతున్న డోనాల్డ్ ట్రంప్, కమలా హ్యారిస్‌లు ఏబీసీ న్యూస్ నిర్వహించిన చర్చలో పాల్గొన్నారు. ఆ ఇద్దరూ అనేక అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అబార్షన్లు, యుద్ధాలు, ఆర్థికం, హౌజింగ్ సంక్షోభం లాంటి అంశాలపై చర్చించుకున్నారు. రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్.. పోటాపోటీగా డిబేట్‌లో పాల్గొన్నారు. తొలుత ఇద్దరూ చర్చావేదికపై హ్యాండ్‌షేక్ ఇచ్చుకున్నారు. ఆ తర్వాత తమ విధానాలను వివరించారు. ఒకవేళ అధ్యక్షురాలిగా ఎన్నికైతే, మధ్యతరగతి కుటుంబాలకు, చిన్న వ్యాపారులకు సపోర్టు ఇవ్వనున్నట్లు హ్యారిస్ వెల్లడించారు. ట్రంప్ గెలిస్తే ఆయన కేవలం బిలియనీర్లకు మాత్రమే పన్ను మినహాయింపులు కల్పిస్తారని హ్యారిస్ ఆరోపించారు. దేశ ప్రజల కోసం ట్రంప్ వద్ద ఎటువంటి ప్రణాళిక లేదని ఆమె పేర్కొన్నారు. బైడెన్ సర్కారులో ఇమ్మిగ్రేషన్ విధానం సరిగా లేదని ట్రంప్ ఆరోపించారు. ట్రంప్ పాలన సమయంలో దేశంలో నిరుద్యోగం పెరిగినట్లు హ్యారిస్ పేర్కొన్నారు. ఓ దశలో ఇద్దరూ వ్యక్తిగత విమర్శలు కూడా చేసుకున్నారు. హ్యారిస్ ఓ మార్క్సిస్టు అని, ఆమె తండ్రి మార్క్సిస్టు అని ట్రంప్ పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో దేశానికి ఎంతో చేసినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. ఒకవేళ ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైతే, అబార్షన్లపై నిషేధం విధిస్తారని హ్యారిస్ ఆరోపించారు. అయితే దేశవ్యాప్తంగా అబార్షన్లను నిషేధించేందుకు చట్టాన్ని తెస్తారా అన్న ప్రశ్నకు ట్రంప్ దాటవేశారు. బైడెన్ పాలనలో క్రైం పెరిగినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఆ ఆరోపణలను హ్యారిస్ ఖండించారు. ట్రంప్‌పైనే కేసులు ఉన్నాయని, రాజకీయ బలంతో ఆయన న్యాయవ్యవస్థపై ఆధిపత్యం చూపించినట్లు ఆరోపించారు. ఇజ్రాయిల్–హమాస్ యుద్ధంపై కూడా ఇద్దరూ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఒకవేళ తాను దేశాధ్యక్షుడిగా ఉండి ఉంటే, ఆ యుద్ధం వచ్చేదికాదని ట్రంప్ తెలిపారు. ఇజ్రాయిల్‌కు సపోర్టు ఇస్తున్నట్లు హ్యారిస్ తెలిపారు. ఒకవేళ ట్రంప్ అధ్యక్షుడైతే, పుతిన్ కీవ్‌లో ఉండేవారని హ్యారిస్ విమర్శించారు. పుతిన్ వత్తిడికి ట్రంప్ తలొగ్గేవాడు అని ఆమె పేర్కొన్నారు. కీవ్‌లో కూర్చున్న పుతిన్.. పశ్చిమ దేశాలపై కన్నేసేవాడని, స్నేహం పేరుతో చాలా తొందరగా పుతిన్‌కు లొంగిపోయేవాడవనని, లంచ్‌కు పుతిన్ నిన్ను తినేసేవాడని హ్యారిస్ ఆరోపించారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ఆపడమే తన ఉద్దేశం అని ట్రంప్ తెలిపారు. అమెరికా మంచి కోసం ఈ యుద్ధాన్ని త్వరగా నిలిచిపోవాలని ఆశించారు.

మండపాల వద్ద నిర్వహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఎస్సై వి.శేఖర్

రామడుగు, సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ : రామడుగు మండల పరిధిలో గల గ్రామాలలో మరియు స్థానిక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా నిర్వాహకులకు ఎస్సై వి.శేఖర్ కొన్ని సూచనలు చేశారు.ఎస్సై మాట్లాడుతు..ఎలాంటి గొడవలు లేకుండా రాత్రి 9 గంటల లోపు నిమజ్జనాలు పూర్తి చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.అలాగే డీజేలను వాడవద్దని,మంటపాల వద్ద విద్యుత్తు వైర్లను ముట్టుకోకుండా పలు జాగ్రత్తలను పాటించాలని సూచించారు.అదేవిధంగా మండపాలకు వచ్చే స్త్రీలు,యువతులు,చిన్నపిల్లలు ఇబ్బందులు పడకుండా భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు సమర్పించే వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.నిమజ్జనం సమయంలో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో దారి మధ్యలో విద్యుత్ వైర్లకు తగిలే ప్రమాదం ఉన్నంతన తగిన జాగ్రత్తలు పాటించాలి మరియు కాలువలు చెరువుల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్,పోలీస్ సిబ్బంది,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

జై గణేష్ నగర్ వినాయకుడి దర్శనం చేసుకున్న సి.ఐ టి.శివకుమార్, అమరచింత ఎస్.ఐ. సురేష్

భక్తిశ్రద్ధలతో వినాయకుడి నిమజ్జన ఉత్సవాలను జరుపుకోవాలి సిఐ

అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ : అమరచింత మండలంలోని బిసి కాలనీలోని జై గణేష నగర్ లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాన్ని ఆత్మకూరు మండల సిఐ శివకుమార్ అమరచింత మండల ఎస్సై సురేష్ సందర్శించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల దగ్గర భక్తి గీతాలతో,భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించుకోవాలని, నిమజ్జన సమయంలో యువత ఎలాంటి డ్రగ్స్ తీసుకోకూడదని,మత్తు పానీయాలకు డ్రగ్స్ కు యువత దూరం ఉండాలని, వినాయకుడి మండపాల దగ్గర నిమజ్జన సమయంలో జరుగుతున్నటువంటి దృశ్యాలను,యువతను పెద్దవాళ్లు గమనిస్తూ ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో వినాయకుడి నిమజ్జనం జరుపుకోవాలని అక్కడ ఉన్న యువతకు నిర్వాహకులకు వారు సూచించారు. జై గణేష్ నగర్ లోని వినాయక మండపాన్ని దాతల సహకారంతో,పెద్దవారి సహకారంతో కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని విగ్రహ దాత శ్రీ మహంకాళి శ్రీనివాసులు గారికి, వివిధ కార్యక్రమాలకు సహకరించిన కేశం నాగరాజు గౌడ్ గారిని,అలాగే సోమవారం రోజున దాదాపుగా రెండు వేయిల మందికి అన్నదానం చేసిన అన్నదాత ఉప్పరి తిరుపతి కి,సహకరించిన ప్రతి ఒక్కరికి, ఇప్పటివరకు జై గణేష్ నగర్ వినాయకుని సందర్శించిన నాయకులకు మరియు ఆత్మకూరు మండలం సిఐ టి.శివకుమార్ గారికి,అమరచింత మండల ఎస్సై సురేష్ గార్లకు జై గణేష్ నగర్ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికిపాలాభిషేకం

–బిహుజురాబాద్ రజక సంఘం నాయకులు హర్షం.

–బికోటి ఉమెన్స్ కాలేజీ కి చాకలి ఐలమ్మ పేరు చరిత్రత్మకం.

కరీంనగర్, సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ : చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి నీ పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ కోటి లోని మహిళా యూనివర్సిటీ కి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని,చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియ మించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రజకులు, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక శంకర్, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, నాగవెల్లి రాజు, సుంకరి రాజేందర్, సుంకరి రాజమౌళి, కొలిపాక రవి, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై ధ్వజమెత్తిన యువనేత..

శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 11 జనం రిపోర్టర్ : గాంధీ దమ్ముంటే రాజీనామా చేసి గెలువు.. కాంగ్రెస్ కండువా కప్పుకోలేదా..? చేరింది అవాస్తవమా..? ప్రతిపక్ష పార్టీలోనే ఉన్నా అన్నావు కదా.. భారాస పార్టీ ఆఫీసుకు రా ఊసరవెల్లిలా రంగులు మార్చడం గాంధీకే సాధ్యం శేరిలింగంపల్లి ప్రజలు అరికెపూడికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్, ధ్వజం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్, అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వాల్సిన పదవిని పార్టీ మారి అధికార పార్టీ కాంగ్రెస్ కండువా కుప్పుకున్న అరికెపూడికి ఇవ్వడం అన్యాయమన్నారు. అరికెపూడి గాంధీకి సిగ్గు ఉంటే రాజీనామా చేసి గెలిచి పదవిని తీసుకోవాలని సవాల్ విసిరారు. తాను పార్టీ మారలేనని అంటూ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కుప్పుకుంది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీ సవట రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించిన పాపానికి వారికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు శేరిలింగంపల్లిలో భారాసను గెలిపిస్తే తానే గెలిచినట్లుగా బిల్డప్ ఇస్తూ ఇప్పుడు నిజాన్ని అబద్ధం చేసే కుట్రలు పన్నుతున్నారన్నారు. తాను ప్రతిపక్షంలోనే ఉన్నానని చెప్పడంపై తీవ్ర స్థాయిలో రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంది నీవు కాదా అరికెపూడి గాంధీ అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా నీ నోటితో నువ్వు చెప్పింది కూడా అవాస్తవమేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లోకి వెళ్తున్నానని ప్రకటించింది కూడా నువ్వు కాదా ..? అరికెపూడి గాంధీ అని నిలదీశారు. అరికెపూడి గాంధీ ఇన్నాళ్లు ప్రజలను మోసం చేస్తూ వచ్చారని, ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కూడా అపహాస్యం చేస్తున్నారని వెల్లడించారు. అరికెపూడి గాంధీ వెంటనే శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే అరికెపూడి గాంధీపై భారాస పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. శేరిలింగంపల్లి ప్రజలకు అండగా భారాస ఉంటుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఊసరవిల్లి లాంటి అరికెపూడి గాంధీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు..

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com